ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -340 పేజీలు - 08 వెల - 04/- గురువారం 6 నవంబర్ 2025

# పరిమితంగానే పునర్ వ్యవస్థీకరణ

## కొత్తగా 2జిల్లాలు! మదనపల్లె, మార్కాపురం

### స్పష్టత దిశగా మంత్రివర్గ ఉపసంఘం

**పలు మండలాల 'జిల్లాలు' మార్పు**

**పాలనా సౌలభ్యం, చిరకాల డిమాండ్ల పరిశీలన**

**ఉపసంఘంలో రెవెన్యూ శాఖ ప్రజెంటేషన్**

**డివిజన్లపై మరింత స్పష్టత రావాలన్న మంత్రులు**

**మరోసారి సమావేశమవుతాం: మంత్రి అనగాని**

**ప్రతిపాదిత జిల్లాలు.. వాటి పరిధిలోకొచ్చే రెవెన్యూ డివిజన్లు**



**అమరావతి,నవంబర్5ఆంధ్రప్రగతి**
కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపై మంత్రివర్గ ఉపసంఘం, రెవెన్యూ శాఖలు స్పష్టత నిచ్చాయి. ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో ఉన్న మార్కాపురం, చిత్తూరు జిల్లాలోని మదనపల్లెను కొత్త జిల్లాలుగా ఏర్పాటు చేయాలనే అభిప్రాయానికి వచ్చాయి. జిల్లాలు, డివిజన్ల పునర్వ్యవస్థీకరణపై బుధవారం రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం మరోసారి సమావేశమైందిమిగతాది 2లో...

# భారత జట్టు అద్భుతమైన పునరాగమనం చేసింది.

**ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన ప్రపంచ కప్ గెలిచిన మహిళా క్రికెట్ జట్టు**

**జట్టు సభ్యులకు తన నివాసంలో ఆతిథ్యం ఇచ్చిన ప్రధానమంత్రి**

**'నమో' అని సంతకం చేసిన జెర్సీ ప్రధానికి బహూకరణ**



వన్డే ప్రపంచ కప్ గెలిచిన భారత మహిళా క్రికెట్ జట్టు సభ్యులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం సాయంత్రం తన నివాసంలో ఆతిథ్యమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన జట్టు సభ్యులను అభినందించారు. వరుసగా మూడు ఓటముల తర్వాత భారత జట్టు అద్భుతమైన పునరాగమనం చేసిందని ఆయన కొనియాడారు.మహిళా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో పాటు జట్టు సభ్యులు సాయంత్రం ప్రధాని నివాసానికి చేరుకున్నారు. ప్రపంచ కప్ విశేషాలను ప్రధానితో పంచుకున్నారు. ఈ సందర్భంగా 'నమో' అని సంతకం చేసిన టీమిండియా జెర్సీని ప్రధానికి మహిళా జట్టు బహూకరించింది.2017 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్ చివరి వరకు పోరాడి ఓడింది. నాడు రన్నరప్‌తో సరిపెట్టుకుంది. అప్పుడు మిథాలీ రాజ్ నేతృత్వంలోని భారత జట్టు ప్రధానిని కలిసింది. ఈ విషయాన్ని మోదీ గుర్తు చేసుకున్నారు. అనంతరం మోదీకి ప్రపంచ కప్‌ను అందించారు.



## తెలంగాణ సరిహద్దు సమీపంలో

# కాల్పుల మోత...

## ముగ్గురు మావోయిస్టుల మృతి

**ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్**

**కూంబింగ్ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి**

**మృతదేహాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్న బలగాలు**

**జనవరి నుంచి ఇప్పటివరకు 477 మంది మావోయిస్టుల హతం**

**ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని వెల్లడి**

# తెలుగు రాష్ట్రాల్లో కార్తీక పౌర్ణమి సందడి

**సముద్రతీరాలు, నదీతీరాల్లో పుణ్యస్నానాలు**

**ఆలయాల్లో శైవరాధన..కార్తీక దీపాల వెలిగింపు**

**హైదరాబాద్/అమరావతి,నవంబర్5ఆంధ్రప్రగతి** తెలుగు రాష్ట్రాల్లో కార్తీకపౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామునే సముద్ర, నదీస్నానాలు ఆచరించారు. దగ్గరలోని ఆలయాలకు వెళ్లి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదావరి, కృష్ణానదుల్లో స్నానం చేయడంతో పాటు, తీరప్రాంతాల్లో ఆలయాల్లో సందడి నెలకొంది. ఇకపోతే శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు జరిగాయి. ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపారాధన చేసి, అరటి డొప్పలలో దీపాలు వెలిగించి నదిలో వదిలారు



# ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

**రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం - పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**



# అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

## తుఫాన్ నష్టం, పనుల పురోగతిపై పవన్ సమీక్ష

**అమరావతి,నవంబర్5ఆంధ్రప్రగతి**
ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు.ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో మిగతాది 2లో...




## ఎస్ఐఆర్‌ను రాహుల్ గాంధీ

# సమర్థిస్తున్నారా, వ్యతిరేకిస్తున్నారా?

**రాహుల్ గాంధీ ఓటు చోరీ విమర్శలు.. కౌంటర్ ఇచ్చిన ఎన్నికల సంఘం**

**హర్యానాలో ఓటు చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపణలు**

**హర్యానా ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నుంచి అభ్యంతరాలు రాలేదని వెల్లడి**




# అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్ రెడ్డికి వచ్చిన ఇబ్బందేమిటి?

**హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు ఉండకూడదో చెప్పాలి**

**నేను మొదట సెక్యులర్ భావాలు కలిగిన వ్యక్తినన్న రేవంత్ రెడ్డి**

**మోదీ, కేసీఆర్ ఇద్దరూ ఒకటేనని విమర్శ**

షేక్‌పేట,**నవంబర్5ఆంధ్రప్రగతి**
అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్ రెడ్డికి వచ్చిన ఇబ్బందేమిటని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా షేక్‌పేటలోమిగతా 2లో...



# బీహార్‌లో నేడు తొలిదశ పోలింగ్

**భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం**

**18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో తొలిదశ ఓటింగ్**

**ఉదయం 7నుంచి సాయంత్రి 6 వరకు పోలింగ్**

పాట్నా,**నవంబర్5ఆంధ్రప్రగతి**
బిహార్ అసెంబ్లీ ఎన్నికల సమరం కీలక ఘట్టానికి చేరుకుంది.
నేటి తొలివడత పోలింగ్‌కు ఇసి పక్కాగా ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో కేటాయించిన పోలింగ్ కేంద్రాకు ప్రత్యేక వాహనాల్లో చేరుకున్నారు. రెండు విడతల పోలింగ్‌లోమిగతాది 2లో...



# బీహార్‌లో నేడు తొలిదశ పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా తొలి విడత పోలింగ్ 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో గురువారం జరుగనుంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటలతో ముగుస్తుంది. కొన్ని నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో మాత్రం ముందస్తు జాగ్రత్తగా సాయంత్రం 5 గంటలకే పోలింగ్ ముగుస్తుంది. తొలి విడత పోలింగ్ జరుగనున్న నియోజకవర్గాల్లో అందరి దృష్టి ప్రధానంగా వైశాలి జిల్లాలోని రఘోపూర్ అసెంబ్లీ నియోజకవర్గంపై ఉంది. ఇక్కడి నుంచి ఆర్జేడీ నుంచి 'మహాగఠ్‌బంధన్' ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్ పోటీ చేస్తున్నారు. రెండు సార్లు వరుసగా రఘోపూర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఆయన హ్యాట్రిక్ విజయం కోసం బరిలో ఉన్నారు. గతంలో ఆ నియోజకర్గానికి తేజస్వి తండ్రి లాలూప్రసాద్ యాదవ్ రెండుసార్లు, తల్లి రబ్రీదేవి మూడుసార్లు ప్రాతినిధ్యం వహించారు. ఇద్దరూ రఘోపూర్ నుంచి గెలిచే ముఖ్యమంత్రులు అయ్యారు. మహూవా నియోజకవర్గం కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ కొత్తగా ఏర్పాటు చేసిన 'జన్‌శక్తి జనతా దళ్' నుంచి పోటీ చేస్తున్నారు. ఈ ఏడాది మొదట్లో ఆర్జేడీ నుంచి తేజ్ ప్రతాప్ బహిష్కరణకు గురయ్యారు. ఇటీవల జన్‌సురాజ్ కార్యకర్త దులార్ చంద్ యాదవ్ హత్యకు గురైన మొకామా నియోజకవర్గంలోనూ ఓటర్లు ఎవరికి పట్టం కడతారనే ఆసక్తి నెలకొంది. ఈ హత్య కేసులో అరెస్టయిన అనంత్ సింగ్ మొకామా నుంచి జేడీయూ టిక్కెట్‌పై పోటీలో ఉన్నారు. ఆయన తరఫున కేంద్ర మంత్రి లలన్ సింగ్ ప్రచారం చేశారు. కాగా, గురువారంనాడు పోలింగ్ జరుగనున్న తారాపూర్ నియోజకవర్గంపైనా ఆసక్తి నెలకొంది. ఇక్కడి నుంచి ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు సామ్రాట్ చౌదరి పోటీలో ఉన్నారు. గురువారంనాడు పోలింగ్ జరుగనున్న తొలి విడత ఎన్నికల్లో 1,314 మంది అభ్యర్థులు తమ అదృష్టం పరీక్షించుకోనున్నారు. 3.75 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 50,000కు పైగా పోలింగ్ స్టేషన్లను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. మహిళల కోసం 1,000కు పైగా ప్రత్యేక బూత్‌లు ఏర్పాటు చేసింది. ఓటర్ ఐడీ కార్డు లేకపోతే ఆధార్, పాన్, పెన్షన్ కార్డు, డ్రైవర్ లైసెన్స్ వంటి 11 పత్రాలు ఉపయోగించుకునే అవకాశాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కల్పించింది. భద్రత కోసం పోలీసులు, కేంద్ర బలగాలతో కలిపి 50,000 వేల మందిని మోహరించింది. డ్రోన్లు, సీసీటీవీల పర్యవేక్షణలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు జరిగాయి. అసెంబ్లీ ఎన్నికల పోరు ప్రధానంగా ఎన్డీయే, ఇండియా కూటమి మధ్యనే ఉంటుందనే అంచనా ఉండగా, ప్రశాంత్ కిషోర్ జన్‌సురాజ్ పార్టీ కూడా అన్ని స్థానాల్లోనూ పోటీకి దిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 8 సభల్లో పాల్గొనగా, రాహుల్ 14 సభల్లో, నితీష్ 41 సభల్లో, తేజస్వి అత్యధికంగా 96 సభల్లో పాల్గొన్నారు. కాగా, రెండో విడత పోలింగ్ 122 నియోజకవర్గాల్లో నవంబర్ 11న జరుగనుంది. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

# తెలుగు రాష్ట్రాల్లో కార్తీక పౌర్ణమి సందడి

(మొదటి పేజీ తరువాయి)

. భక్తులు దానధర్మాలు, నదీ స్నానాలు చేసారు. శ్రీశైలంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా మల్లన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండే పాతాళగంగలో పుణ్య స్థానాలు ఆచరించి స్వామిఅమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. స్వామిఅమ్మవార్ల దర్శనానికి 4 గంటల సమయం, ప్రత్యేక దర్శాన్నికి 2 గంటల సమయం పట్టింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. ఆలయాల్లో దీపాలు వెలిగించి, పూజలు, అభిషేకాలు చేసారు. వరంగల్ వేయిస్తంబాల దేవాలయం, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, రామప్ప దేవాలయం, కురవి వీరభద్రస్వామి, పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ కొనసాగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు జరిగాయి. యాదాద్రి లక్ష్మీనరసింహుడి క్షేత్రంలో భక్తుల రద్దీ కనిపించింది. స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని భక్తులతో శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. శివనామస్మరణంతో శివాలయాలు మారుమోగాయి. తెల్లవారుజాము నుండే అలయాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించి, భక్తులు ప్రత్యేక అభిషేకాలు చేసారు.



మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారి దర్శనానికి బారులు తీరారు. బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, ఝరాసంగం కేతకి సంగమేశ్వర, సంగారెడ్డి సోమేశ్వర ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా భద్రాచలం వద్ద గోదావరి నదిలో భక్తుల పుణ్య స్నానాలు ఆచరించారు. కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేసారు. మణుగూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో శివాలయాలు కిటకిట లాడాయి. తెల్లవారుజాము నుంచి భక్తులు కార్తీక దీపాలు వెలిగించి, పూజలు చేస్తున్నారు. ధర్మపురి,బాసర, కాళేశ్వరంల వద్ద గోదావరి స్నానాలకు భక్తుల రద్దీ పెరిగింది. అనంతరం ఆలాయాల్లో దీపారాధాన చేపట్టారు.

# ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

**రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం - పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**

**అమరావతి,నవంబర్5ఆంధ్రప్రగతి**

ఈసారి ఖరీఫ్ మాసానికి 51 లక్షల మెట్రిక్ టన్నుల మేర ధాన్యం కొనేందుకు సిద్ధం అయ్యామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అంటే రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం అయినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమైన సంస్కరణ చేశామని.. రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో రైతులను ఆదుకోవాలని నిర్ణయించామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అనేక సందర్భాల్లో ఏ విధంగా దళారులను ప్రోత్సహించినా పరిస్థితులను మార్చేందుకు కృషి చేశామన్నారు. రైతులతో మాట్లాడి ఈ పరిస్థితుల్లో మార్పులు తెచ్చేందుకు ప్రయత్నించామని చెప్పారు. తేమ శాతంలో పారదర్శకత లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడేవారన్నారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను.. 6 కోట్ల గోతాలను కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కొన్ని సందర్భాలలో 6 నెలలు నుంచి 9 నెలల వరకు బకాయిలు ఇవ్వలేదని గుర్తుచేశారు. దాదాపు రూ.1670 కోట్ల బకాయిలు గత ప్రభుత్వం వదిలి వెళ్ళిందని విమర్శించారు. దాదాపు 87 శాతం ధాన్యం కొనుగోలు డబ్బులు 48 గంటల్లో ఇచ్చామని తెలిపారు. ఈ సారి 24 గంటల్లోనే పేమెంట్ చేసేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఉదయం, 12 గంటలకు, 2 గంటలకు, 4 గంటలకు, 7 గంటలకు ధాన్యం అమ్మినా రోజు వారికి పేమెంట్ చేస్తున్నామని.. అంటే కేవలం 2 గంటల్లోనే డబ్బు చెల్లిస్తామన్నారు. సెలవు రోజుల్లో మాత్రం తదుపరి రోజు చెల్లిస్తామని మంత్రి చెప్పారు. మాయిశ్చర్ రీడింగ్ విషయంలో బ్లూ టూత్ ద్వారా లెక్కించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వాట్సప్ ద్వారా ధాన్యం కొనుగోలుకు అవకాశం ఇస్తున్నామని... ఈ సీజన్‌లో రైతులు ఇప్పటికే ఈ సౌలభ్యాన్ని వాడుతున్నారని మంత్రి తెలిపారు. నవంబర్‌లో 11 లక్షలు, డిసెంబర్‌లో 25 లక్షలు, జనవరిలో 8 లక్షలు, ఫిబ్రవరిలో 3 లక్షలు, మార్చిలో మరో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సిద్ధం అవుతున్నట్లు వెల్లడించారు. జనవరి నుంచి జిల్లా హెడ్ క్వార్టర్‌లలో గోధుమ కేజీ 18 రూపాయలకు అందించాలని చూస్తున్నట్లు తెలిపారు. దీపం 2 పథకం విషయంలో నవంబర్ 30 వరకు 3వ విడత కొనసాగుతుందని స్పష్టం చేశారు. మొంథా తుఫాను బాధితులకు పౌరసరఫరాల శాఖ నిత్యావసరాలు అందించిందన్నారు. ఇప్పటికే స్మార్ట్ కార్డులు 92 శాతం పంపిణీ పూర్తి అయిందని అన్నారు. నెలాఖరున మిగిలిన కార్డులు వెనక్కి తీసుకుని... మనమిత్ర యాప్ ద్వారా కోరిన వారికి పరిశీలించి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కౌలు రైతులకు 50 వేలు టారపాలిన్‌లు ఉచితంగా అందిస్తామని మంత్రి అన్నారు. చాలా జిల్లాల్లో ఈ క్రాప్ పూర్తి అయిందని.. అసలు గతంలో వారు ఎంతమంది దగ్గర నుంచి కొనుగోలు చేశారో ఆ పార్టీ నేత చెప్పాలని డిమాండ్ చేశారు. 39 లక్షల 51 వేల ఎకరాలు ధాన్యం కొనుగోలు ఈ క్రాప్ కింద నమోదు అయినట్లు తెలిపారు. 85 లక్షల మెట్రిక్ టన్నులు క్రాప్ వస్తుందని భావిస్తున్నామన్నారు. పంట నష్టం నమోదు చేసి అందించినప్పుడు ధాన్యం కొనుగోలు చేయరని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నూటికి నూరు శాతం ఈ క్రాప్‌లో నమోదు అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. తమవి కాని ఆస్తులు రేషన్ కార్డు జారీలో చూపిస్తున్న మాట నిజమే అని అదంతా లెగసీ వల్ల వచ్చిందని.. దీనిపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కందిపప్పు విషయంలో ప్రైస్ ఇంటర్వెన్షన్ అవసరం లేదని భావిస్తున్నామన్నారు. గోధుమ 1 కేజీ కుటుంబానికి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పీడీఎస్ రైస్ విషయంలో 5 నిముషాల్లో నిర్ధారణ చేసి సీజ్ చేసే అవకాశం ఉంటుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# పరిమితంగానే పునర్ వ్యవస్థీకరణ

(మొదటి పేజీ తరువాయి).

ఇప్పటిదాకా వచ్చిన ప్రతిపాదనలు, వాటిలోని సాధ్యాసాధ్యాలు, శాఖాపరమైన సూచనలపై రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సీసీఎల్ఏ(ఇన్‌చార్జి) జి.సాయిప్రసాద్ ప్రజంటేషన్ ఇచ్చారు. దీని ప్రకారం... కొత్తగా రెండు జిల్లాలు, ఏడు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలను పరిశీలించారు. దీని ప్రకారం... పీలేరు, మదనపల్లె రెవెన్యూ డివిజన్లతో 'మదనపల్లె జిల్లా'ను ఏర్పాటు చేసే అవకాశముంది. ఇందులో మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాలు ఉండే అవకాశముంది. మదనపల్లె రాష్ట్రంలోనే అతిపెద్ద డివిజన్. కొత్తగా పీలేరును కూడా డివిజన్‌గా చేయాలన్న ప్రతిపాదన రెవెన్యూశాఖ నుంచే వచ్చింది. పలమనేరు నియోజకవర్గంలోని ఆరు మండలాలు,




చిత్తూరు డివిజన్‌లోని కొన్ని మండలాలతో కొత్తగా మదనపల్లె జిల్లా ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఇందులో సదుం, సోమల, చౌడేపల్లె, పుంగనూరు, రొంపిచర్ల, పులిచెర్ల మండలాలు ఉండనున్నాయి. మదనపల్లెలోని 11 మండలాలు ఎలాగూ ఉంటాయి. ఇక రాయచోటి డివిజన్‌లోని 4 మండలాలను (పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభంవారిపల్లె) కొత్త జిల్లాలో కలపాలని ప్రతిపాదించారు. మొత్తంగా ప్రతిపాదిత మదనపల్లె డివిజన్‌లో 28 మండలాలు ఉంటాయి.

'మార్కాపురం జిల్లా' ఇలా...

మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు రెవెన్యూ డివిజన్లతో కొత్తగా 'మార్కాపురం జిల్లా' ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇందులో... గిద్దలూరు రెవెన్యూ డివిజన్‌ను కొత్తగా ఏర్పాటు చేస్తారు. మార్కాపురం జిల్లాలో 21 మండలాలు ఉండనున్నాయి. ఒకప్పుడు కందుకూరు డివిజన్ ప్రకాశం జిల్లాలో భాగంగా ఉండేది. జగన్ హయాంలో దీనిని నెల్లూరులో కలిపేశారు. ఇప్పుడు... మళ్లీ కందుకూరు డివిజన్‌లోని ఐదు మండలాలను (కందుకూరు, లింగసముద్రం, గుడ్లూరు, ఉలవపాడు, ఓలేటివారిపాలెం)లను ప్రకాశంలో కలపాలని ప్రతిపాదించారు.

## తెలంగాణ సరిహద్దు సమీపంలో కాల్పుల మోత...

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య బుధవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మరణించినట్లు సమాచారం. తెలంగాణ సరిహద్దుకు సమీపంలోని తార్లగూడ ప్రాంతంలో ఈ ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.

వివరాల్లోకి వెళితే... అన్నారం, మరిమల్ల గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై నిఘా వర్గాల నుంచి పక్కా సమాచారం అందింది. దీంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) బృందాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువర్గాల మధ్య కాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను, కొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. అయితే, దీనిపై అధికారికంగా పూర్తి ప్రకటన వెలువడాల్సి ఉంది. బుధవారం సాయంత్రం నాటికి కూడా ఆపరేషన్ కొనసాగుతూనే ఉందని అధికారులు వెల్లడించారు. "బీజాపూర్ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతోంది, పరిస్థితి సాధారణంగానే ఉంది. ఆపరేషన్‌కు సంబంధించిన కీలక వివరాలను తగిన సమయంలో అందిస్తాం" అని మధ్యాహ్నం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఈ ఘటనపై స్పందిస్తూ, హతమైన మావోయిస్టులు అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పనిచేస్తున్న స్థానిక కమిటీలకు చెందినవారై ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

2026 మార్చి నాటికి దేశం నుంచి మావోయిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవలే ప్రకటించిన నేపథ్యంలో భద్రతా బలగాలు ఆపరేషన్లను తీవ్రతరం చేశాయి. ఛత్తీస్‌గఢ్‌లో 2024 జనవరిలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1,785 మందిని అరెస్ట్ చేశారు. వివిధ ఆపరేషన్లలో 477 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఒకవైపు సైనిక చర్యలు కొనసాగిస్తూనే, మరోవైపు 'ఆత్మసమర్పణ్ ఏవం పునర్వాస్ నీతి 2025', 'నియాద్ నెల్ల నార్ యోజన' వంటి పథకాల ద్వారా లొంగిపోయిన వారికి పునరావాసం కల్పిస్తూ ప్రభుత్వం ద్వంద్వ వ్యూహాన్ని అమలు చేస్తోంది.

## అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్ రెడ్డికి వచ్చిన ఇబ్బందేమిటి?

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందని విమర్శించారు. నియోజకవర్గంలో రూ. 400 కోట్లతో అభివృద్ధి పనులను చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ నగరంలో మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కిషన్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. కిషన్ రెడ్డికి సవాల్ విసిరితే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తాను మొదట సెక్యులర్ భావాలు కలిగిన వ్యక్తినని అన్నారు. కొడంగల్‌లో తాను మూడుసార్లు గెలవడంలో మైనారిటీల సహకారం ఉందని వెల్లడించారు.

ఇరవై నెలల కాంగ్రెస్ పాలనలో మైనారిటీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇద్దరూ ఒకటే అన్నారు. ముస్లింలను బీఆర్ఎస్ మోసం చేస్తోందని అన్నారు. సవాల్ విసిరి పారిపోవడం కేటీఆర్‌కు అలవాటేనని అన్నారు.

## ఎస్ఐఆర్‌ను రాహుల్ గాంధీ సమర్థిస్తున్నారా, వ్యతిరేకిస్తున్నారా?

ఓట్ల చోరీ అంశంపై 'హైడ్రోజన్ బాంబు' పేరిట కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించగా, కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిస్పందించింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. 25 లక్షల ఓట్ల చోరీ జరిగిందని, బ్రెజిల్ మోడల్‌కు కూడా ఇక్కడ ఓటు ఉందని ఆరోపించారు. ఈ ఆరోపణలపై ఈసీ స్పందించింది.

రాహుల్ గాంధీ ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను సమర్థిస్తున్నారా? వ్యతిరేకిస్తున్నారా? చెప్పాలని ఈసీ ప్రశ్నించింది. గత ఏడాది హర్యానాలో ఎన్నికలు జరిగాయని, వాటికి ముందు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాలేదని తెలిపింది. పోలింగ్ స్టేషన్‌లలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లు ఏం చేస్తున్నారని ప్రశ్నించింది.

## అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి)

అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం లభించనుందని తెలిపారు. మొంథా తుఫానులో నష్టపోయిన కౌలు రైతుల వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులకి పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం కేంద్రం సహకారంతో వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తోంది. ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నిధులు పొందడంలో, వాటిని వినియోగించే పక్రియలో సీఎం చంద్రబాబు తగిన సూచనలు అందిస్తున్నారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలన్న కృతనిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉంది. ఇందులో అధికార యంత్రాంగం కీలక భూమిక పోషించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు..

# పీఎంజేవీకే పనుల కోసం రూ.203.69 కోట్లు విడుదల

**రాష్ట్రంలో మైనారిటీల వికాసానికి "జన్ వికాస్" ద్వారా విస్తృత మౌలిక వసతులు**

**చంద్రబాబు నాయకత్వంలో కేంద్ర పథకాల సమర్ధ వినియోగం**

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**

**ఆంధ్రప్రగతి నంద్యాల నవంబర్ 05:**



రాష్ట్రంలో ప్రధానమంత్రి జన్ వికాస కార్యక్రమం (పీఎంజేవీకే) ద్వారా మైనారిటీల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పనుల కోసం రూ.203.69 కోట్లు మొత్తాన్ని కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్ర బడ్జెట్ 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మైనారిటీ సంక్షేమం కోసం కేటాయించిన బడ్జెట్ లో పీఎంజేవీకే కింద రూపొందించిన పనులు, అభివృద్ధి ప్రణాళిక, ఆర్థిక తోడ్పాటు, తదితర వాటి పూర్తికి రూ. 203.69 కోట్లు మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసిందని మంత్రి పేర్కొన్నారు. మైనారిటీలు ఎక్కువగా ఉండే ప్రాంతాల అభివృద్ధి, సమస్యలను పరిష్కరించడానికి కేంద్రం నేతృత్వంలో, రాష్ట్రాల భాగస్వామ్యంతో పీఎంజేవీకే పథకాన్ని అత్యంత పటిష్టంగా, పారదర్శకంగా అమలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, కేంద్ర మైనారిటీ పథకాలను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా మైనారిటీ వర్గాల సంక్షేమానికి కార్యాచరణ బద్దంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు. కేంద్రం నిధులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సమన్వయంతో ముందుకు సాగడంలో భాగంగానే 2025-2026 ఆర్థిక సంవత్సరంలో పీఎంజేవీకే పనుల కోసం నిధులు విడుదల చేయడం తో విస్తృత మౌలిక వసతుల కల్పనకు అవకాశం కలుగుతుందని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.

# నంద్యాల ఐఎంఏ మహిళా విభాగ నూతన కార్యవర్గం ఎన్నిక.

**అధ్యక్షురాలుగా డాక్టర్ మాధవి**

**కార్యదర్శులు గా డాక్టర్ సునీత,డాక్టర్ శైలజ**



నంద్యాల ఐ.ఎమ్.ఏ. మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి.



నంద్యాల ఐ.ఎమ్.ఏ. మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ పెసల సునీత.



నంద్యాల ఐ ఎమ్ ఏ. మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ శైలజ.

**ఆంధ్రప్రగతి నంద్యాల నవంబర్ 05:** నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు. 250 మంది మహిళా వైద్యులు నంద్యాల ఐఎంఏ లో ఉన్నారు. రెండు సంవత్సరాల పదవీ కాలానికి 38 మంది తో పూర్తిస్థాయి కార్యవర్గాన్ని సీనియర్ మహిళా వైద్యులు డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద, డాక్టర్ వసుధ,డాక్టర్ లక్ష్మీ సౌజన్య పర్యవేక్షణలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం నూతన అధ్యక్షురాలు గా మధు చిన్నపిల్లల ఆసుపత్రి నిర్వాహకురాలు, సీనియర్ అనస్తిషియా వైద్య నిపుణులు డాక్టర్ మాధవి ఎంపికయ్యారు. డాక్టర్ పెసల సునీత, డాక్టర్ శైలజ కార్యదర్శులుగా ఎన్నుకోబడ్డారు.

కోశాధికారిగా డాక్టర్ హరిత,

ఉపాధ్యక్షులుగా డాక్టర్ నాగ రేఖ,డాక్టర్ ధనలక్ష్మి, సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ శశికిరణ్, డాక్టర్ నెట్ల శిల్ప, డాక్టర్ సింధుశ్రీ ,డాక్టర్ గీతావాణి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా డాక్టర్ వేమిరెడ్డి రాధిక, డాక్టర్ రజని, డాక్టర్ తనూజ, డాక్టర్ దివ్య తేజ, సహా కోశాధికారులుగా డాక్టర్ లలిత, డాక్టర్ మల్లీశ్వరి ఎంపిక కాగా,

కార్యవర్గ సభ్యులుగాడాక్టర్ సునీత,డాక్టర్ అనూష హేమంత్, డాక్టర్ కీర్తి, డాక్టర్ అనిత, డాక్టర్ భారతి, డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ వకుల క్రాంతి, డాక్టర్ మధు ప్రీతి, డాక్టర్ స్ఫూర్తి, డాక్టర్ ప్రసన్నలక్ష్మి, డాక్టర్ అనూష గింజుపల్లి, డాక్టర్ ఫాతిమా, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ అనుప్రియ, డాక్టర్ శివజ్యోతి, డాక్టర్ చరిష్మా లు ఎన్నికయ్యారు. ఐఎంఏ రాష్ట్ర విభాగం లో ఉన్న డాక్టర్ వసుధ, డాక్టర్ లక్ష్మీ సౌజన్య, గతంలో నంద్యాల ఐఎంఏ మహిళా విభాగానికి నాయకత్వం వహించిన డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద, డాక్టర్ కల్పన, డాక్టర్ అరుణ కుమారిలు ప్రత్యేక ఆహ్వానితులుగా కార్యవర్గ సమావేశంలో పాల్గొంటారు. నూతన నంద్యాల ఐఎంఏ మహిళా విభాగానికి ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి ,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, కార్యదర్శి డాక్టర్ పనీల్ కుమార్, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ అనిల్ కుమార్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్యదర్శులు డాక్టర్ సునీత,డాక్టర్ శైలజ లు మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా గిరిజన ప్రాంతాలలో వైద్య శిబిరాలు, విద్యాసంస్థలలో బాలికలకు ఆరోగ్య అవగాహన సదస్సులు, వైద్య శిబిరాలు నిర్వహిస్తూ వస్తున్నామని ఈ సేవా కార్యక్రమాలను కొనసాగించడం జరుగుతుందని అన్నారు. నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం తో కలిసి సంయుక్తంగా వైద్యులకు ఆధునిక ఆవిష్కరణలపై నిరంతర వైద్య విద్య సదస్సులు నిర్వహిస్తామన్నారు.

# యువత ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి.

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా. : దేశ అభివృద్ధిలో యువతదే ప్రధాన పాత్ర - ఎంపీ బైరెడ్డి శబరి.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబరు 05:** యువతలోని ప్రతిభను వెలికితీయడానికి యువజనోత్సవాలు ఒక సువర్ణావకాశమని, యువత తాము నైపుణ్యం కలిగిన రంగాల్లో ప్రతిభను ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. బుధవారం నంద్యాల రామకృష్ణ డిగ్రీ, పిజి కళాశాల ఆడిటోరియంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా యువజనోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ జి. రాజకుమారి, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, సెట్కూరు సీఈఓ డా. కె. వేణుగోపాల్, కళాశాల చైర్మన్ జి. రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ ప్రగతి, టిడిపి నాయకుడు ఎన్.ఎం.డి. ఫిరోజ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని యువతలోని సృజనాత్మకత, ప్రతిభ, నాయకత్వ లక్షణాలను వెలికితీయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం యువజనోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తోందని తెలిపారు. వ్యాసరచన, వాక్చాతుర్యం, పెయింటింగ్, నృత్యం, గానం, జానపద కళలలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. యువతకు వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని, ఇదే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశమని అన్నారు. విద్యార్థి దశలో ఎదురయ్యే గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించడం ద్వారా జీవితంలో విజయపథంలో ముందుకు సాగవచ్చన్నారు. జిల్లాలో ఎక్కువ మంది వ్యవసాయ ఆధారిత కుటుంబాల నుంచే ఉన్నందున, విద్యార్థులు తమ నైపుణ్యాలను సమాజానికి ఉపయోగపడే విధంగా మలచుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబం నుండి కనీసం ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పమని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ, వారిలో నేర్చుకునే తపనను పెంపొందించాలన్నారు.





ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో యువత ప్రధాన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. యువత సాంప్రదాయ విలువలను కాపాడుకుంటూ ఆధునికతను అంగీకరించాలన్నారు. మహిళా క్రికెట్ జట్టు ఇటీవల వరల్డ్ కప్ గెలిచి దేశ గౌరవాన్ని నిలబెట్టిందని, యువత వారిని ఆదర్శంగా తీసుకొని తమ తమ రంగాల్లో ప్రతిభ చూపాలని పిలుపునిచ్చారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

# జిల్లాలో వన్ స్టాప్ సెంటర్‌కు మంత్రి, కలెక్టర్ శంకుస్థాపన



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబరు 05 :** నంద్యాల జిల్లాకు వన్ స్టాప్ సెంటర్ మంజూరైందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ తెలిపారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఆవరణలో 60 లక్షల రూపాయలతో నిర్మించనున్న వన్ స్టాప్ సెంటర్ భవనానికి





మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం వన్ స్టాప్ సెంటర్" పథకం కింద దేశవ్యాప్తంగా మహిళల రక్షణ, సహాయం, పునరావాసం కోసం సెంటర్లను ఏర్పాటు చేస్తోందని, ప్రస్తుతం నంద్యాల జిల్లా కూడా ఆ జాబితాలో చేరడం గర్వకారణమని తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, నంద్యాల వన్ స్టాప్ సెంటర్ నిర్మాణానికి రూ. 60 లక్షల నిధులు కేటాయించగా, నిర్మాణ బాధ్యతను ఏపీఎంఎస్ఐడీసీ ఏజెన్సీకి అప్పగించామని తెలిపారు. ఈ సెంటర్ ద్వారా బాధిత మహిళలు మరియు బాలికలకు ఆరోగ్య సేవలు, న్యాయ సలహాలు, చట్టపరమైన సహాయం, మానసిక కౌన్సిలింగ్, తాత్కాలిక వసతి వంటి ఐదు రకాల సమగ్ర సేవలను ఒకే చోట అందించనున్నట్లు వివరించారు. వన్ స్టాప్ సెంటర్ లక్ష్యం మహిళలపై జరిగే హింసా సంఘటనలలో బాధితులకు తక్షణ సహాయం అందించడం, వారికి మానసిక ధైర్యం, చట్టపరమైన రక్షణ, మరియు అవసరమైన వైద్యసహాయం అందించడమేనని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా బాధిత మహిళల తరలింపు మరియు అత్యవసర సేవల నిమిత్తం ఉపయోగించే వాహనానికి మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ అధికారి లీలావతి, జిల్లా అధికారులు, మహిళా సంక్షేమ విభాగ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బస్సులు.. రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల , నవంబర్ 05:** రవాణా కమిషనర్ వారి ఆదేశాల మేరకు, నంద్యాల పట్టణ పరిధిలోని విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులతో జిల్లా రవాణా శాఖ అధికారి జి.వి. శివారెడ్డి మరియు ఉప జిల్లా విద్యా అధికారి శంకర్ ప్రసాద్ కలిసి జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి జి.వి. శివారెడ్డి మాట్లాడుతూ.. విద్యాసంస్థలకు చెందిన బస్సులు, వ్యాన్ల వంటి వాహనాలు నడపేటప్పుడు పాటించవలసిన రోడ్డు భద్రతా నియమాలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదం సంభవించినప్పుడు విద్యార్థుల రక్షణ కోసం అనుసరించవలసిన చర్యలు, వాహనాల్లో తప్పనిసరిగా అమర్చవలసిన భద్రతా పరికరాలపై విపులంగా అవగాహన కల్పించారు. ఉప జిల్లా విద్యా అధికారి శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యాసంస్థల యాజమాన్యం రవాణా శాఖ సూచనలను కచ్చితంగా పాటించాలన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను అనుసరించి విద్యార్థులను పాఠశాలకు సురక్షితంగా తీసుకురావడం, తిరిగి వారి గమ్యస్థానాలకు భద్రంగా చేర్చడం విద్యాసంస్థల యాజమాన్యానికి పూర్తి బాధ్యత అని సూచించారు. ఈ సమావేశంలో మోటార్ వాహన తనిఖీ అధికారి జి. శ్రీకాంత్, సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారి జి. సుబ్బయ్య అలాగే నంద్యాల పట్టణంలోని వివిధ విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీశైలం జ్వాలాతోరణం కార్యక్రమానికి పటిష్ట భద్రత ఏర్పాట్లు.

**స్వయంగా హాజరై భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్.**





**ఆంధ్రప్రగతి శ్రీశైలం నవంబర్ 05:** కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో గంగాధర మండపం వద్ద జరగనున్న జ్వాలాతోరణం కార్యక్రమానికి స్వయంగా హాజరై భక్తుల భద్రత, బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షొరాణ్ ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గుడి పరిసర ప్రాంతాలు, గంగాధర మండపం, క్యూలైన్లు, నంది మండపం తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ జ్వాలాతోరణం కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని ముఖ్యమైన కూడళ్ల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. భక్తులు పోలీసు వారి హెచ్చరికలను సూచనలను పాటించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.



# ప్రభుత్వ సర్వజన వైద్యశాలను జిల్లాలో ఆదర్శ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతాం.!

**- మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**రోగులకు మెరుగైన వైద్య సేవలు, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి.**

**- కలెక్టర్ రాజకుమారి గణియా**

**అత్యవసర పరికరాల కోసం ఎంపీ ల్యాడ్స్ నిధులు వినియోగం - ఎంపీ బైరెడ్డి శబరి.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 05:** ప్రతిరోజు సుమారు 1500 మంది రోగులు వస్తున్న నంద్యాల ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు అన్ని మౌలిక సదుపాయాలు, ఆధునిక వైద్య పరికరాలు, మెరుగైన చికిత్సా సేవలు అందించాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ ఆదేశించారు. బుధవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాల కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా అధ్యక్షతన జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో మంత్రి ఫరూక్, ఎంపీ బైరెడ్డి శబరి, కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ఆసుపత్రిలోని మౌలిక సదుపాయాల లోపాలు, వైద్య సిబ్బంది కొరత, పారిశుద్ధ్యం, మానవ వనరులు, పరికరాల అవసరం తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లాలోనే ఆదర్శ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆసుపత్రి ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించనున్నట్లు స్పష్టం చేశారు. ఆసుపత్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను ఆధునీకరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని, గతంలో క్రిటికల్ కేర్ యూనిట్‌కు భూమిపూజ చేసినట్లు గుర్తుచేశారు. అదేవిధంగా మహిళల భద్రత, రక్షణ కోసం వన్ స్టాప్ సెంటర్ నిర్మాణానికి కూడా ఈరోజు భూమిపూజ నిర్వహించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది కొరతను తక్షణమే గుర్తించి, త్వరగా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి ప్రకటించారు. ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా జరిగే ఆపరేషన్లు ఎక్కువగా ఉంటే, ఆసుపత్రి అభివృద్ధికి అంతగా నిధులు సమకూరుతాయని చెప్పారు. ఆ నిధుల ద్వారానే ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. సిజేరియన్ ఆపరేషన్లు అధికంగా జరుగుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలనీ, అనవసర సిజేరియన్ ఆపరేషన్లపై జిల్లా వైద్య శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆసుపత్రి పరిసర ప్రాంతాల డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా మాట్లాడుతూ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో బెడ్ సామర్థ్యం, వైద్య విద్యార్థుల సౌకర్యాలు, వైద్య పరికరాల లభ్యత, సిబ్బంది ఖాళీలు వంటి అంశాలపై సమీక్షించామని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణకు కొత్త ఏజెన్సీని కేటాయించామని, సెక్యూరిటీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వచ్చిన నిధులను ఆసుపత్రి అభివృద్ధికి వినియోగిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రిలో టెక్నీషియన్ల కొరత, పరికరాల అవసరం, సిఎస్ఆర్ మరియు ఎంపీ ల్యాడ్స్ నిధుల వినియోగంపై నిర్ణయాలు తీసుకున్నట్లు వివరించారు. ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, ఆసుపత్రిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే గర్భంలో గర్ల్ బేబీల అబార్షన్లు ఎక్కువగా జరుగుతున్నాయన్న అంశంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, వాటిని నియంత్రించేందుకు కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఆమోదించిన అంశాలు:గత ఏప్రిల్‌లో జరిగిన సమావేశం నుండి ఇప్పటివరకు అభివృద్ధికి ఖర్చు చేసిన వివరాలను పరిశీలించి ఆమోదం. పాత డీజిల్ బిల్లుల బకాయిలకు రూ. 97,500/- చెల్లింపుకు ఆమోదం.

ఎంసిహెచ్ బ్లాక్‌లో రోటరీ క్లబ్ సహకారంతో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఆమోదం. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి ప్రతిపాదనలను పైఅధికారులకు సమర్పిస్తాం. ఐదు లక్షల రూపాయల లోపు పరికరాలను కలెక్టర్ నిధుల ద్వారా, ఐదు లక్షల దాటిన పరికరాలను ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా సమకూర్చే నిర్ణయం.

సంబంధిత ఏజెన్సీ సహకారంతో మహాప్రస్థానం వాహనాలు సమకూర్చే నిర్ణయం. ప్రభుత్వ పథకం కింద ఏర్పాటు చేస్తున్న తృప్తి క్యాంటీన్‌ను నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించనున్నట్లు ప్రకటించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఆల్ ఇండియా ఒలంపియాడ్ పరీక్షలో ప్రభంజనం సృష్టించిన శ్రీ శాంతినికేతన్ విద్యార్థులు









**ఆంధ్రప్రగతి నంద్యాల నవంబర్ 05:**
ఆల్ ఇండియా ఒలింపియాడ్ ఆన్ లైన్ టెస్ట్ నిర్వహించిన పరీక్ష నందు నంద్యాల పట్టణము నందలి శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల విద్యార్థులు విజయ దుందుభిని మ్రోగించారు. ఈ సందర్భంగా సంజీవనగర్ శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ పాఠశాల నందు మెరుగైన ఫలితాలను సాధించిన విద్యార్థులకు బహుమతుల ప్రధాన కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ శ్రీ సుధాకర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ పరీక్ష నందు ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులు పాల్గొనగా ఆల్ ఇండియా స్థాయిలో ప్రథమ బహుమతిని 14 మంది విద్యార్థులు, ద్వితీయ, తృతీయ బహుమతులను 78మంది విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్ మెరుగైన ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు ఇలాంటి ఫలితాలు సాధించడం తమకెంతో ఆనందదాయకమని, తమ పాఠశాల విద్యా స్థాయి ఎలాంటిదో విద్యార్థులు సాధించిన ఈ విజయాలే నిదర్శనాలని కొనియాడారు. అన్ని పాఠశాలలతో పోటీ పడుతూ తమ పాఠశాల ఎప్పుడూ ముందంజలో ఉంటుందని, సాటిలేని మేటి ఫలితాలు సాధించడంలో తమ విద్యా సంస్థలు వెనుకాడవని వివరించారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు జ్ఞాపిక, మెడల్ మరియు ప్రశంసా పత్రం నుంచి సత్కరించారు.

## మహానంది ఓంకార పుణ్యక్షేత్రంలో కార్తీకపౌర్ణమి బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన.

**కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించు ప్రదేశాలలో భక్తులు అప్రమతంగా ఉండాలి.**

**పోలీస్ శాఖ హెచ్చరికలు, సూచనలు భక్తులు తప్పనిసరిగా పాటించాలి.**

**నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి ఎం.జావళి.**





**ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు నవంబర్ 05:**
శివాలయాలలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తుల రద్దీకి అనుగుణంగా ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన పోలీసులతో ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలతో నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి.జావళి మహానంది పుణ్యక్షేత్రంలో పర్యటించి భక్తుల భద్రత కొరకు ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఎస్ పి ఎం. జావళి బండిఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓంకారం మరియు మహానంది పుణ్యక్షేత్రాలను సందర్శించి కార్తీకపౌర్ణమి సంధర్భంగా సాయంత్రం జరుగబోవు కోటిదీపోత్సవం మరియు జ్యాలతోరణం కార్యక్రమానికి సంబందించిన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి క్యూలైన్లు,పంచలింగాల వద్ద ఏర్పాట్లు,విరాలకేంద్రం,కోనేరు పరిసర ప్రాంతాలు జ్యాలతోరణం జరుగు పదేశం మొదలగు ప్రాంతాలలో బందోబస్తూ ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం మరియు అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని సంబందిత అదికారులను ఆదేశించారు. పుణ్య స్నానాలను ఆచరించడానికి విచ్చేసే భక్తులు, యువకులు పోలీసువారి హెచ్చరికలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. కోనేరువద్ద చిన్న పిల్లలపై వారి తల్లిదండుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి. పోలీసులు సూచించే సూచనలు, హెచ్చరికలు ప్రజల రక్షణ, భద్రత కొరకేనని గ్రహించాలి. ఈ కార్యక్రమంలో తో పాటు తాలూకా రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, బండిఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ జగన్మోహన్, మహానంది సబ్ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోటపాడులో వెలిగిన 502 దీప కాంతులు.

**- కార్తీక పౌర్ణమి వేడుకలు అంబరాన్ని తాకాయి.!**



**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల నవంబర్ 05:**
జ్యోతి స్వరూపుడైన పరమేశ్వరుడికి అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని, సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల చెన్నకేశవ స్వామి ఆలయం నందు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల ప్రధాన ఆకర్షణగా దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 502 దీపాలంకరణ కార్యక్రమం జరిగింది. దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, దీపారాధన యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరించారు. "ఈ కార్తీకమాసంలో భక్తి శ్రద్ధలతో దీపాలు వెలిగించడం వల్ల సకల పాపాలు తొలగిపోతాయి మరియు ఎటువంటి దుష్టశక్తులు దరిచేరవు" అని ఆయన తెలిపారు. నిజానికి, దీపం అజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞానమనే వెలుగును ప్రసాదిస్తుందని, అందుకే దీపానికి ఇంతటి విశిష్టత ఉందని భక్తులు విశ్వసిస్తారు. దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొత్తం 502 దీపాలను వెలిగించి ఆలయాన్ని దివ్య కాంతులతో అలంకరించారు. ఉదయం రాష్ట్ర అర్చక సంఘం అధ్యక్షుడు కోటపాటి శ్రీనివాసులు స్వామి ఆధ్వర్యంలో పవిత్రమైన హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించబడింది. మధ్యాహ్నం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ పవిత్ర కార్యక్రమంలో సమరసత సేవ ఫౌండేషన్ మండల కన్వీనర్ మల్లీశ్వరి, మాజీ సర్పంచ్ శకుంతలమ్మ, రామ సుబ్బారెడ్డి, కుళాయి రెడ్డి, రామ గోవిందు స్వామి, చిన్న సర్వయ్య, గోవిందస్వామి, సుబ్బరాయుడు స్వామి, మహేష్, నరసింహస్వామి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, దీప కాంతుల వెలుగులో స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## శ్రీశైలంలో కార్తీకపౌర్ణమిని దృష్టిలో ఉంచుకొని పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు.

**జ్వాలాతోరణం కార్యక్రమం భద్రత ఏర్పాట్లు పరిశీలన.**

**పోలీస్ శాఖ హెచ్చరికలు, సూచనలు భక్తులు తప్పనిసరిగా పాటించాలి.**

**కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితిని పర్యవేక్షిస్తున్న అడిషనల్ ఎస్పీ అడ్మిన్.**







**ఆంధ్ర ప్రగతి శ్రీశైలం నవంబర్ 05:**
జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మరియు జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలంలో వెలసిన శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారిని దర్శనం నిమిత్తం వివిధ ప్రాంతాలలోని భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు భక్తులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్ .యుగంధర్ బాబు శ్రీశైలం నందు పర్యటించి కార్తీక పౌర్ణమి సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ.. శ్రీశైలంలో జరుగు జ్వాలాతోరణం కార్యక్రమం భద్రత ఏర్పాట్లు పరిశీలించడం జరిగిందని,అంతేకాక భక్తులు వెళ్ళే క్యూ లైన్ లు,పార్కింగ్ ప్రదేశాలు,దేవాలయ పరిసరప్రాంతాలు, కమాండ్ కంట్రోల్ రూమ్ పరిశీలించడం మరియు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ముక్యమైన కూడళ్ళులో సిబ్బందిని ఏర్పాటు చెయ్యడంతోపాటు సూచికలు (సైన్ బోర్డ్స్ ) ఏర్పాటు చెయ్యడం జరిగింది. పాతాలగంగా మెట్ల మార్గం తదితర ప్రదేశాలను తెల్పిన ప్రాంతాలను స్వయంగా సందర్శించి భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే ఆదేశాలలో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు పరిశీలించి సంబందిత అదికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. భక్తులు పోలీసువారి హెచ్చరికలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఇవి వారి రక్షణ, భద్రత కొరకే అని గ్రహించాలన్నారు. భక్తులు వారితోపాటు వారి పిల్లలను పుణ్యస్నానాలు ఆచరించడానికి తీసుకుని వచ్చినప్పుడు వారి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతంలోకి వెళ్లకుండా చూసుకోవాలన్నారు. పోలీసు వారి సూచనలు పాటిస్తూ,ఆనందంగా, ఆహ్లాదకరంగా పుణ్య స్నానాలు ఆచరించి సురక్షితంగా మీ గమ్యస్థానాలను చేరుకోవాలని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తో పాటు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ సంబంధిత ఇన్స్పెక్టర్ ప్రసాదరావు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి..!

**- రాసిన వార్తలో తప్పు ఏదైనా ఉంటే లీగల్ గా వెళ్ళండి..కానీ దాడులు చేస్తే సహించం..!**

**-తమిళనాడు, పశ్చిమ బెంగాల్, బీహార్ తరహాలో సీనియర్ జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలి.**

**-నంద్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ 19వ వార్షికోత్సవ వేడుకలు.**

**-జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంస్థ ఏపీడబ్ల్యూజేఎఫ్.. జిల్లా కన్వీనర్ మద్దయ్య.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల బ్యూరో, నవంబర్ 05:**
లిఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా కన్వీనర్ మద్దయ్య యాదవ్ అన్నారు.. బుధవారం నంద్యాల జిల్లా కేంద్రంలోని( భగత్ సింగ్ కార్యాలయం ) ఏపీ డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా కార్యాలయంలో సంస్థ 19వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ మద్దయ్య యాదవ్ హాజరయ్యారు. ముందుగా 19వ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం జిల్లా కన్వీనర్ మద్దయ్య యాదవ్ మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్య అని, ఒక జర్నలిస్టు రాసిన వార్తలో ఏదైనా తప్పు ఉంటే లీగల్ గా వెళ్లాలి తప్ప దాడులు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. మరి ముఖ్యంగా నేటి సమాజంలో జర్నలిజం( జర్నలిస్టుల) పరిస్థితి దయానియంగా ఉందన్నారు. కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ జర్నలిస్టులను గుర్తించి తమిళనాడు, పశ్చిమ బెంగాల్, బీహార్ తరహా లో సీనియర్ జర్నలిస్టులకు జర్నలిస్ట్ పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్టు ముసుగులో అనేక సంఘాలు ఏర్పడ్డాయని, కానీ నిరంతరం జర్నలిస్టు సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంస్థ ఏపీడబ్ల్యూజేఎఫ్ అని గౌరవంగా చెబుతున్నానన్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం త్వరలో మరిన్ని కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేయడానికి రాష్ట్ర కమిటీ కూడా సిద్ధంగా ఉందన్నారు. నంద్యాల జిల్లా కేంద్రం సీనియర్ జర్నలిస్టు పిట్టం నాగవర్ధన్ రెడ్డి( ఆంధ్రప్రభ పీసీ ఇంచార్జి ) మాట్లాడుతూ ప్రస్తుతం చదువుకుంటున్న పిల్లలకు జర్నలిస్ట్ కోటాలో జిల్లా కేంద్రంలోని అన్ని ప్రైవేటు పాఠశాలలు ఉచిత చదువు అందజేయాలని కోరుతున్నామన్నారు. జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, వారికి గృహాలు నిర్మించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నంద్యాల నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు మాదాల శ్రీనివాసులు(ప్రజాశక్తి), ప్రధాన కార్యదర్శి ఏ జగన్ మోహన్(ఆంధ్రజ్యోతి), సహాయ కార్యదర్శి ఇక్బాల్ హుస్సేన్(పల్లెవెలుగు బ్యూరో), పిట్టం నాగవర్ధన్ రెడ్డి ఆంధ్రప్రభ నంద్యాల ఆర్ సి ఇంచార్జి( సీనియర్ జర్నలిస్ట్ ), తేజ టీవీ నంద్యాల ఇంచార్జి గోపాజి. సత్యం, సీనియర్ ప్రజాశక్తి జర్నలిస్ట్ లు సోమశేఖర్, సుబ్బరాయుడు, నంది ధాత్రిక ఎండి కిరణ్, శేఖర్ యాదవ్, కుమారస్వామి, విజన్ టీవీ ఎం డి జాకోబ్, జనం న్యూస్ బ్యూరో గంటల గిరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 5 నవంబర్ 2025





# కొత్తూరులో వైభవంగా జరిగిన సామూహిక ఒడిబియ్యం కార్యక్రమం.!

**రాష్ట్రాల నుండి తరలివచ్చిన మహిళలు.వేడుకగా సామూహిక వడిబియ్యం.**

**ఆలయ ప్రధాన అర్చకులు కంపమల సురేష్ శర్మ.ఆలయ ఈవో ఎం. రామకృష్ణ.**

**సుమారు 4 వేల మంది మహిళలకు సామూహిక వదిబియ్యం.**







**ఆంధ్ర ప్రగతి కొత్తూరు పాణ్యం నవంబర్ 05:** నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం నిర్వహించిన సామూహిక వడిబియ్యం అంగరంగ వైభవంగా ఒక గొప్ప వేడుకగా జరిగింది.



ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల పుల్లయ్య స్వామి, నారాయణస్వామి, వీరస్వామి, కంపమల్ల సురేష్ శర్మ కార్యనిర్వాహణాధికారి రామక్రిష్ణ, ఆలయ అధికారి సుబ్బారెడ్డి ల ఆధ్వర్యంలో పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్సై నరేంద్రనాథ్ రెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో సంతానలేని మహిళలకు సామూహిక వడి బియ్యం కార్యక్రమము వైభవంగా ఒక పండుగలా నిర్వహించారు.

రాష్ట్ర నలుమూలల నుండి యేగాక ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులందరూ శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామివార్లను దర్శించుకుని అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు భక్తిశ్రద్ధలతో ఎంతో వైభవంగా నిర్వహించారు.

అనంతరం కొత్తూరు సుబ్బరాయుడు క్షేత్రంలో ఉన్న కళ్యాణ మంటపము నందు సంతాన లక్ష్మి పూజ నిర్వహించి, సంతానం లేని మహిళలకు ఒడిబియ్యం కార్యక్రమం ఎంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన మహిళలకు సుమారు 4 వేలు మందికి చీర, సారెతో ఉచితంగా ఇవ్వబడిన బియ్యము పోసి సంతాన లక్ష్మి పూజ చేయించి వేదమంత్రములతో ఆశీర్వదించారు. అనంతరం హాజరైన భక్తులందరికీ అన్న ప్రసాదము వితరణ చేశారు. ఆంధ్రప్రదేశ్లో ఏ క్షేత్రంలో కూడా చేయని విధంగా సంతానం లేని మహిళల కోసం కొత్తూరు సుబ్బరాయుడు క్షేత్రంలోని ఆలయ అధికారులు మరియు ఆలయ అర్చకులు సంతాన లక్ష్మి పూజ నిర్వహించి సంతానం లేని సంతానం కలగాలని వేదమంత్రాలతో ఆశీర్వదించి ఓడి బియ్యం



కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, శివరామిరెడ్డి, సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, ఎన్సిసి విద్యార్థులు, వివిధ సేవకులు, గ్రామ ప్రజలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









---

## యాగంటి క్షేత్రంలో "కార్తీక పౌర్ణమి" సందర్భంగా

# ఆకాశ జ్యోతి వెలిగించిన కాటసాని దంపతులు.











**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె నవంబర్ 05:** నంద్యాల జిల్లాలోని బనగానపల్లె మండలం లోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో ఈరోజు కార్తీక పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వైయస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆయన సతీమణి శ్రీమతి కాటసాని ఉమామహేశ్వరమ్మ మరియు యువనాయకుడు కాటసాని శివ నరసింహారెడ్డి ఆయన సతీమణి శ్రీమతి రూపాశ్రీ మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో క్షేత్రానికి ఎగువన ఎర్రలమల పర్వత గిరుల్లో శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన సంస్థ దాతల సహకారంతో స్థూపంవద్ద ఆకాశమహాదీపోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ.. ఈ క్షేత్రంలో ప్రతి ఏడాది కార్తీక పౌర్ణమి రోజున అఖండ జ్యోతి వెలిగేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. అరుణాచలంలో పౌర్ణమి రోజున ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారో అలాంటి ఏర్పాట్లు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు.ప్రధానంగా ఖండ జ్యోతిని వెలిగించేందుకు 1250 కేజీల ఆవు నెయ్యితో 800 మీటర్ల దీపపువత్తితో అఖండ జ్యోతి వెలిగించడం జరిగింది.అని అన్నారు. కార్తీక పౌర్ణమి యాగంటి క్షేత్రానికి విచ్చేసే భక్తులు అఖండ జ్యోతిని దర్శించుకుని ఆ పరమశివుని కృపకు పాత్రులు కావాలని కాటసాని రామ్ భూపాల్ రెడ్డి కోరారు.మహా దీపోత్సవం కార్యక్రమంలో కాశిరెడ్డి నాయన ఆశ్రమ నిర్వాహకుడు గణపతి నాయన, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ సరికొత్త మైలురాయి చేరుకుంది.

**ప్రపంచవ్యాప్తంగా భారత్ లో తయారైన ఐఫోన్ల లభ్యత.**

**జనసేన పార్టీ నాయకులు దండు మురళీ కృష్ణ.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 05:** ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన ప్రధానులలో భారత ప్రధాని విశ్వవిజేత నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ మరో మైలురాయి చేరుకున్నదని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు దండు మురళి కృష్ణ తెలిపారు.భారత్ లో తయారైన ఐఫోన్ లు మరియు ఆపిల్ ఫోన్ లు ప్రపంచ అభివృద్ధికి శక్తినిస్తునాయి అన్నారు.అంతేకాకుండా సెప్టెంబర్, 2025 నాటికి ఆపిల్ ఇండియా ఆదాయం $9 బిలియన్లకు చేరింది అని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా అమ్ముడవుతున్న ప్రతి 5 ఐఫోన్ లలో ఒకటి ఇప్పుడు భారత్ లో తయారుయినదే అన్నారు.భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న సంకేతిక మరియు ఉత్పాదక రంగ వ్యవస్థకు ఇది ఒక గర్వించదగిన మైలురాయి అని తెలిపారు.ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారత్ సరికొత్త మైలురాయిని చేరుకుంది. భారత్ తయారు చేసిన ఐఫోన్‌లనే నేడు ప్రపంచమంతా ఉపయోగిస్తుంది.

---

# సంచార చికిత్స కార్యక్రమం.

**డాక్టర్ కాంతారావు నాయక్.**

**జిల్లా ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి.**

**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ నవంబర్ 05:** గ్రామంలో బుధవారం నాడు డాక్టర్ ముఖేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని డాక్టర్ కాంతారావు నాయక్ పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ కాంతారావు నాయక్ మాట్లాడుతూ..

ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు , మాతా శిశు సంరక్షణ సేవలు, పాఠశాల విద్యార్థుల సేవలు, బెడ్ రిడన్ రోగుల సేవలు,ప్రాథమిక వైద్య సలహాలు మరియు మందులు అందించబడతాయని, వైద్య సేవలను సులభంగా అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడిందని తెలిపారు.




దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి వైద్యం అందించడం ప్రధాన లక్ష్యం అని తెలిపారు.

మాత శిశు సంరక్షణ, చిరు వ్యాధులు మరియు రిఫరల్ సేవలు, ప్రజలకువ్యాధుల పట్ల అవగాహహన కలిగించడం ముఖ్యమని తెలిపారు. తదనంతరము ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. అసంక్రమిత వ్యాధుల సర్వే పూర్తిచేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు పూర్తి చేయాలని ,పిల్లలలో పుట్టుకతో వచ్చే లోపాలను గుర్తించి జిల్లా కేంద్రానికి రిపేర్ చేయాలని సూచించారు.

గర్భవతులకు చిన్న పిల్లలకు అందిస్తున్న సేవలను గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముఖేష్ డాక్టర్ ఆంజనేయులు నాయక్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ ప్రజలందరూ ఈ సంచార చికిత్స కార్యక్రమంలో ఆరోగ్య సేవలను వినియోగించు కోవాలని వైద్యాధికారి ముఖేష్ మరియు ఆంజనేయులు తెలిపారు.

---

## గవర్నర్ జస్టిస్ నజీర్‌కు లా డాక్టరేట్ అభినందనలు తెలిపిన సిఎం చంద్రబాబు



అమరావతి,నవంబర్5: కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం నుంచి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రతిష్టాత్మక డాక్టర్ ఆఫ్ లాస్ డిగ్రీని అందుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ గౌరవం.. చట్టం, న్యాయం, ప్రజాసేవలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేసిన కృషిని ప్రతిబింబిస్తోందన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను సీఎం చంద్రబాబు అభినందనలతో ముంచెత్తారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ఈ ఎక్స్ ఖాతాకు గవర్నర్ ఏపీ అంటూ ట్యాగ్ చేసి.. ఈ పోస్ట్ చేశారు. బుధవారం హుబ్లీలోని నవనగర్‌లో కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం.. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఆ రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ చేతుల మీదగా డాక్టర్ ఆఫ్ లాస్ డిగ్రీని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతో పాటు యూనివర్శిటీ అధికారులు పాల్గొన్నారు. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ అబ్దుల్ నజీర్ పని చేశారు. ఆ పదవి నుంచి రిటైర్ అయిన తర్వాత ఏపీ గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్ బాధ్యతలు చేపట్టారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.

## - నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 05:** పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు 30 మంది లబ్ధిదారులకు 23 లక్షల 19 వేల 943 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య





పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు నాకు విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 30 మంది లబ్ధిదారులకు 23 లక్షల 19 వేల 943 రూపాయల చెక్కుల రూపంలో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, సుబ్బయ్య, కామిని మల్లికార్జున, షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) ,తాటికొండ మహేష్, కృపాకర్, మారుతి ప్రసాద్, జార్జ్, వంటల గల భాస్కర్ రెడ్డి, సదాశివరెడ్డి, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం రాయలసీమ ప్రాంత ప్రజల ఆత్మ జ్యోతి.



**ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 05:** జ్యోతిర్లింగమైన శ్రీశైలం రాయలసీమ ప్రాంత ప్రజల ఆత్మ జ్యోతిగా మహానంది మండలం జనసేన పార్టీ నాయకులు మురళి పేర్కొన్నారు. శ్రీశైలం క్షేత్రం నంద్యాల జిల్లాలోని కొనసాగుతుందని అందుకు అనుగుణంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తామని పేర్కొన్నారు. మహానంది మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా తెలుగు గంగ వినాయక ఘాట్ వద్ద జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నవనందుల పాదయాత్ర చేపట్టిన భక్తులకు ప్రసాద కార్యక్రమం పంపిణీ చేశారు. కాలినడకన వెళుతున్న భక్తులకు వడపప్పు గుళ్ళు అరటి పళ్ళు నీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. కాలినడకన నవనందులు క్షేత్రాలు ప్రదర్శన చేసి సూర్య నందికి చేరుకున్న భక్తులకు సూర్య నంది నుంచి నంద్యాలకు ఉచిత వాహన సేవ సౌకర్యం కల్పించారు. కార్యక్రమంలో మండల జనసేన నాయకులు మురళి ప్రసాదు కాకర్ల శివ రామచంద్రుడు కాకర్ల రామకృష్ణ చందు రామసుబ్బయ్య సుబ్బరాయుడు మద్దిలేటి పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక సప్తాహం.

## డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తి.తి.దే.





**ఆంధ్ర ప్రగతి కర్నూలు నవంబర్ 05:** కర్నూలు నగరం మాధవనగర్ నందు కొలువైన శ్రీ శివరామాలయం నందు గత ఏడు రోజుల నుండి జరుగుతున్న ధార్మిక సప్తాహం బుధవారం సాయంత్రం అత్యంత వేడుకగా ముగిసినది. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు విశిష్ట పండితులచే ధార్మిక ప్రవచనాలు, స్థానిక శ్రీరంగధామం పారాయణ బృందం అధ్యక్షులు బిలకంటి మురళి ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా, భజనలు శ్రవణానందకరంగా సాగినది. బుధవారం కార్తిక పౌర్ణమి విశిష్టతపై జి.బలరామాచార్య ప్రవచించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆలయకమిటీ అధ్యక్షులు అత్తలూరు రాఘవేంద్ర కుమార్, కార్యదర్శి యివటూరి కోటేశ్వరరావు, కోశాధికారి ఇస్కాల రాజశేఖర్, కమిటీ సభ్యులు, పారాయణబృందం సభ్యులు పాల్గొన్నారు.

# జూబ్లీ హీట్ : టీడీపీ జనసేన వైసీపీ కీలకమా ?

**అమరావతి,నవంబర్5ఆంధ్రప్రగతి**
ఏపీలో టీడీపీ జనసేన బీజేపీ కూటమిగా ఉంటూ ప్రభుత్వాన్ని నడుపుతున్నాయి. తెలంగాణాలో అయితే జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ పోటీ చేస్తోంది. సహజంగా అయితే ఎన్డీయే మిత్రులు ఇక్కడ కూడా బీజేపీకి మద్దతు ఇవ్వాలి. తమ కూటమి పార్టనర్ కాబట్టి. అయితే బీజేపీకి ఏపీ పార్టీల ఆంధ్రా ముద్ర పడుతుంది అనుకుందో ఏమో కానీ బాహాటంగా పొత్తు పార్టీలను పిలవడం లేదు. సొంతంగా పోటీ చేస్తూనే వారి సాయం కోరుతోంది. అయితే జనసేన ఈ విషయంలో ఒక అడుగు ముందుకేసి బీజేపీకి మద్దతు ప్రకటించింది. ఆ పార్టీ నేతలు కమలానికే ఓటు వేయమని ప్రచారంలోకి కూడా తాజాగా దిగిపోయారు.




ఇక తెలుగుదేశం పార్టీ స్టాండ్ ఇక్కడ చాలా ముఖ్యం. ఎందుకంటే ఇక్కడ నుంచి 2014 ఎన్నికల్లో టీడీపీ గెలిచింది. ఆ పార్టీకి బలం ఉంది. మరీ ముఖ్యంగా టీడీపీని ఇష్టపడే బలమైన సామాజిక వర్గం ఓట్లు కూడా ఇక్కడ అధికంగా ఉన్నాయి. లెక్క ప్రకారం అయితే బీజేపీకే టీడీపీ అభిమాన అనుకూల వర్గాలు సామాజిక వర్గాల ఓట్లు పడాలి. కానీ అఫీషియల్ గా అయితే టీడీపీ నుంచి ఏ ప్రకటన లేదని అంటున్నారు. దాంతో ఎవరికి తోచిన విధంగా వారు వ్యవహరించే వీలుంది. ఇక్కడ కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారు. ఆయన ఒకనాడు టీడీపీలో ఒక వెలుగు వెలిగారు. పైగా బాబుకు సన్నిహిత నేతగా ఉన్నారు. దాంతో ఆయనకు అనుకూలంగా కాంగ్రెస్ కి మద్దతుగా ఒక బిగ్ టెస్ట్ గా ఉన్న జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో టీడీపీని అభిమానించే సెటిలర్ల ఓట్లు పడవచ్చు అని అంచనా వేస్తున్నారు.

### వైసీపీ సంగతి అదే :

వైసీపీ విషయం తీసుకుంటే ఆ పార్టీకి బీఆర్ఎస్ తో జిగినీ దోస్త్ ఉందని అంటారు. 2014 నుంచి ఈ రెండు పార్టీలు అధినాయకత్వాలు కూడా పరస్పరం సహకరించుకుంటూనే వస్తున్నాయి. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఈ రెండు పార్టీలు ఉన్నాయి. ఇద్దరికీ కష్టాలు ఉన్నాయి. దాంతో బీఆర్ఎస్ కి కాస్త లేపే ఆ కార్యక్రమం అయినా వైసీపీ మద్దతు ఉంటుందని అంటున్నారు. ఇక్కడ రెడ్డి సామాజిక వర్గం ఓట్లు కూడా బాగానే ఉన్నాయని అంటున్నారు దాంతో వైసీపీని అభిమానించేవారు అంతా బీఆర్ఎస్ వైపు ఉంటారు అన్న చర్చ అయితే ఉంది.

### కీ రోల్ గా సెటిలర్స్ :

ఏపీకి చెందిన సెటిలర్స్ ఓట్లు పెద్ద ఎత్తున జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్నాయి. దాంతో ఈ ఓట్లే అభ్యర్థుల జయాపజయాలను నిర్ణయిస్తాయని అంటున్నారు. ఈ ఓట్లతోనే గెలుపు సాధ్యపడుతుందని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ఏపీకి చెందిన ప్రధాన పార్టీల తీరు వాటి అధినాయకత్వాల ఆలోచనలు ఫ్యూచర్ పాలిటిక్స్ ఇవన్నీ కూడా చర్చకు వస్తున్నాయి. ఏది ఏమైనా జూబ్లీ పోరులో ఏపీ పార్టీలు కూడా ఎదురెదురు నిలిచి మరీ అక్కడ తమ స్టాండ్ ఏమిటో చెబుతున్నారని అంటున్నారు. చూడాలి మరి ఎవరిది గెలుపు ఎవరిది వ్యూహం అన్నది.




# అభినందనలు కాదు...
# ప్రోత్సాహం అందించండి !

**అమరావతి,నవంబర్5ఆంధ్రప్రగతి**
మనదేశంలో క్రీడల్లో గెలిచాకనే అభినందనలు, ప్రశంసలు వెల్లువెత్తుతాయి. కానీ ఆడుకోవడానికి పాఠశాల స్థాయిలో లేదా కాలేజీ స్థాయిలో ప్రోత్సాహం మాత్రం అంతంత మాత్రమే. ఏ ప్రభుత్వం వచ్చినా క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం అంటుందే తప్ప..ఆచరించి చూపడం లేదు. ఈ విధానం మారలి. క్రీడలకు ప్రత్యేక పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలి. ఆర్థికంగా వారికి అండగా నిలవాలి. క్రీడ ఏదైనా నేర్చుకునేం దుకు అవసరమైన వసతులు కల్పించాలి. అప్పుడే భారత్ ప్రపంచస్థాయిలో సగర్వంగా నిలబడగలుగు తుంది. క్రీడాకరులు అందుకు సిద్దంగా ఉన్నారు. ఇటీవలి మహిళా క్రికెట్ కప్ విజేతల ప్రయాణమే ఇందుకు ఉదాహరణ. ఇందులో ఆడిన వారంతా దేశం కోసం చెమటోడ్చారు. తాము పడ్డ కష్టాన్ని మరచిపోయి, దేశ కీర్తిపతాకను రెపరెపలాడించారు. ఈ క్రమంలో ఐదు దశాబ్దాల కలను భారత మహిళలు సాకారం చేశారు. ఆకాశమే హద్దుగా అద్భుత ప్రదర్శనతో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని అమ్మాయిల జట్టు ప్రపంచకప్ ఛాంపియన్‌గా నిలిచింది. అడ్డంకులన్నీ అధిగమించి, బలమైన దక్షిణాఫ్రికా జట్టును 52 పరుగులతో ఓడించడం ద్వారా భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని లిఖించింది. దీంతో దేశం గర్వించింది. అయితే దీని వెనక ఒక్కో అమ్మాయి వ్యథాభరిత జీవితం ఉంది. క్రికెట్‌లో తాము రాణించడానికి వ్యక్తిగతం గా ఎంతో శ్రమించారు. ఎన్నో ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. 1973లో మనదేశంలో మహిళా క్రికెట్ సంఘం ఏర్పడిన తర్వాత అంతర్జాతీయ పోటీల్లో భారత మహిళల ప్రస్థానం మొదలైంది. తొలితరం క్రికెటర్లు సొంత బ్యాటు, కిట్టు లేకపోయినా, జనరల్ బోగీల్లో ప్రయాణిస్తూ సొంత డబ్బులపైనో, చందాల పైనో ఆధారపడి దేశం తరపున ఆడారు. ఆ తరువాత స్పాన్సర్లు ముందుకు రావడం, 2005లో బిసిసిఐ పరిధిలోకి రావడం జరిగాయి. 2022లో పురుషుల, మహిళల జట్ల మధ్య వేతన సమానత్వాన్ని, మహిళల ప్రీమియర్ లీగ్‌ను ప్రవేశపెట్టడం,అంతర్జాతీయ క్రికెటర్లతో ఆడే అవకాశం లభించడం, ప్రతిభావంతులైన క్రికెటర్లు వెలుగులోకి రావడం వంటి పరిణామాలతో మహిళల క్రికెట్‌ను ముందుకు తీసుకెళ్లాయి. ఈ క్రమంలో వారు ఎదుర్కొన్న కష్టనష్టాలు అన్నీ దేశం కోసమే అని చెప్పక తప్పదు. తమ వ్యక్తిగత ప్రతిష్ట కోసమో లేదా డబ్బు సంపాదన కోసమో వారు ఆడలేదు. వారు భారత పతకాను ఎగరేయడం వెనక ఉన్న కష్టాలను తెలుసుకుని ప్రోత్సాహనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాలి. అవసరమైతే కేంద్రమే క్రీడలకు సంబంధించి ప్రోత్సాహక కమిటీని ఏర్పాటు చేసి ఇలాంటి కష్టాలను అధిగమించేలా చేయాలి. ఇకపోతే వరుసగా రెండుసార్లు అండర్- 19 అమ్మాయిల జట్టు ప్రపంచకప్ నెగ్గడం, తాజాగా సీనియర్ జట్టు విజయం సాధించడం మహిళా క్రికెట్‌లో ఉజ్వల భవితకు పునాది. ప్రపంచకప్‌లో వరుసగా మూడు పరాజయాలతో డీలాపడిన జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో అమోల్ మజుందార్ కోచ్‌గా, మెంటార్‌గా అందించిన ప్రోత్సాహం ఆటగాళ్లలో మానసిక దృఢత్వాన్ని తీసుకొచ్చింది. వన్డే ప్రపంచకప్ టైటిల్ కొట్టడం లో ఆటగాళ్ల పాత్ర ఎంత కీలకమో.. తెర వెనుక కోచ్ పాత్ర అంతకుమించి ఉంటుంది. క్రీడాకారిణుల ఫిట్‌నెస్, జట్టు ఎంపిక, కెప్టెన్, ఆటగాళ్లకు దిశా నిర్దేశం, డ్రింక్స్‌బ్రేక్ సమయంలో కెప్టెన్‌కు ఎత్తుగడలను చేరవేయడం.. ఇలా ప్రతి విభాగంలో కోచ్ పాత్ర మరువలేనిది. ఇందుకు నిదర్శనమే వన్డే ప్రపంచకప్‌ను సాధించిన వెంటనే టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ పరిగెత్తుకొని వెళ్లి ఒక వ్యక్తి కాళ్లకు నమస్క రించి, ఆలింగనం చేసుకొని కన్నీళు పెట్టుకోవడం. అతడు మరోవరో కాదు.. టీమిండియా హెడ్ కోచ్ అమోల్ మజుందార్.




క్రికెటర్‌గా 21ఏళ్ల ప్రొఫెషనల్ కెరీర్‌లో ఏనాడూ జాతీయ జట్టుకు ఎంపకవ్వని ఆయన, ఇప్పుడు కోచ్‌గా మహిళా జట్టుకు దిశానిర్దేశం చేస్తున్న తీరు అభినందనీయం. ఈ విజయంలో అతనిదీ ప్రత్యేక పాత్ర అని చెప్పక తప్పదు. మజుందార్ దేశవాళీ క్రికెట్ ఆడే క్రమంలో భారత క్రికెట్ జట్టులో మరో సచిన్ అవుతాడని భావించారు. దేశవాళీ క్రికెట్లో ముంబయి తరపున పరుగుల వరద పారించాడు. 'ది వాల్'గా పేరు తెచ్చుకున్నాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 171 మ్యాచుల్లో 11,167పరుగులు చేశాడు. ఇందులో 30సెంచరీల, 60అర్ధసెంచరీలు ఉన్నాయి. ఇక 113 లిస్ట్-ఎ క్రికెట్ మ్యాచుల్లో 3,286 పరుగులు కొట్టాడు. 3సెంచరీలు, 26అర్ధసెంచరీలు చేశాడు. కానీ ఆయనకు ఒక్కసారి కూడా టీమిండియా తరఫున ఆడే అవకాశం దక్కలేదు. అయినా నిరుత్సాహానికి గురికాలేదు. భారత మహిళలజట్టుకు కోచ్‌గా బాధ్యతలు స్వీకరించాక తన పూర్వ వైభవాన్ని రంగరించి క్రీడాకారిణులను మెరికల్లా తీర్చిదిద్దాడు. దీంతో భారత మహిళల జట్టు వన్డే వరల్డ్ కప్ గెలవడంలో కోచ్‌గా కీలక పాత్ర పోషించాడు. భారత జట్టు కప్ గెలవడం వెనుక ఆయన కృషి, పట్టుదల ఎంత ఉందో అర్థం అవుతుంది. భారత జట్టుకు ఆడలేక పోయినప్పటికీ.. కోచ్‌గా తన కలను సాకారం చేసుకుని సంతృప్తిని పొందాడు. డిఫెండింగ్ ఛాంపియన్, అప్పటికే ఓసారి ఓడించిన ఆస్ట్రేలియా సెమీ ఫైనల్స్‌లో 338 రన్స్ చేయడంతో భారత్ ఓడిపోతుందని క్రీడా పండితులు అంచనా వేశారు. ప్రత్యర్థులంతా చుట్టుముడుతున్నా సహచరులు ఒక్కొక్కరు అవుటవుతున్నా అవరోధాల కు ఎదురొడ్డి ఆస్ట్రేలియాపై అజేయంగా 127 పరుగులుచేసి భారత్‌ను విజేతగా నిలపడంలో కీలక పాత్ర జెమీమా రోడ్రిగ్స్‌దే. 'ఐ వుడ్ లైక్ టు థాంక్ జీసస్' అన్న ఆమె మాటలను బట్టి ఆమె దైవబలంతో ముందుకు సాగారని గుర్తించాలి. కడపజిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన 21 ఏళ్ల నల్లపురెడ్డి శ్రీచరణి లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌గా 9 మ్యాచ్‌లు ఆడి, 14 వికెట్లు తీయడం ద్వారా ప్రపంచకప్‌లో నాలుగో స్థానంలో నిలవడం ద్వారా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. టాప్ ఆర్డర్ బ్యాటర్లుసైతం ఆమె బౌలింగ్‌ను ఎదుర్కోవ డానికి ఆపసోపాలు పడటం ఆమె నైపుణ్యానికి నిదర్శనం. 22 వికెట్లతో మన దేశానికే చెందిన దీప్తిశర్మ మొదటిస్థానాన్ని దక్కించుకుని, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌ను సొంతం చేసుకుంది. అత్యధిక పరుగులు చేసిన క్రీడాకారిణిగా వైస్ కెప్టెన్ స్మృతి మందాన నిలిచింది. గ్రూప్ దశలో బ్యాటింగ్‌లో స్మృతీ మంధాన, ప్రతీకా రావల్, అమన్‌జోత్, రిచా ఘోష్, బౌలింగ్‌లో దీప్తి శర్మ, క్రాంతిగౌడ్, రేణుకాసింగ్ సత్తా చాటారు. ఫైనల్స్ లో షఫాలీ వర్మ సూపర్ ఇన్నింగ్స్, దీప్తి శర్మ ఆల్‌రౌండ్ షో, హర్మన్ ప్రీత్‌కౌర్ కెప్టెన్సీ ఇలా అందరి సమిష్టి కృషే జగజ్జేతగా నిలిపింది. జట్టులోని చాలామంది దిగువ మధ్యతరగతివారే. శ్రీచరణి తండ్రి రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో చిన్న ఉద్యోగి. గ్రామీణ నేపథ్యం నుంచి కెప్టెన్‌గా హర్మన్ ప్రీత్ ఎదిగారు. మూడేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయి, ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న రేణుక, పోలీస్ కానిస్టేబుల్ కుమార్తె క్రాంతిగౌడ్, తన తండ్రి చెక్కిన బ్యాట్‌తో కెరీర్ మొదలు పెట్టిన అమన్‌జోత్ లాంటి వారంతా అనేక కష్టాలను ఎదురొడ్డి నిలిచిన వారే. ఇన్ని కష్టాల మధ్య కుటుంబ సభ్యులు, కోచ్‌లు లేదా ఇంకెవరైనా ప్రోత్సాహంతో రాణిస్తున్నారే తప్ప ప్రభుత్వ తోడ్పాటు, ప్రోత్సాహం కరువవుతున్నాయి. క్రీడలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు, క్రీడాకారులు రాణించడానికి కావలసిన ప్రోత్సాహం ప్రభుత్వాల నుంచి రావాలి. వారిని రంగం మీద నిలిపి గెలుపుగుర్రాలుగా మలచాలి.

------------



# తిరిగి టీంలోకి రిషబ్ పంత్

## • దక్షిణాఫ్రికాతో టెస్ట్ జట్టు ప్రకటన

దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ సిరీస్ కోసం టీమ్ ఇండియాను ప్రకటించింది. రిషబ్ పంత్ తిరిగి జట్టుకు వైస్ కెప్టెన్‌గా వచ్చాడు. 2025-27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భారత్ ఆడుతున్న మూడో టెస్ట్ సిరీస్ ఇది. బుధవారం నాడు ప్రెస్ రిలీజ్ విడుదల చేస్తూ బీసీసీఐ జట్టును ప్రకటించింది. నేషనల్ టీమ్‌తో పాటు, బోర్డు దక్షిణాఫ్రికా 'ఎ'తో 3 వన్డే మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇండియా 'ఎ' జట్టును కూడా ప్రకటించింది. దీనికి తిలక్ వర్మ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇంగ్లాండ్ పర్యటనలో నాల్గో టెస్ట్‌లో పంత్‌కు గాయమైంది, ఇందులో అతని కాలి వేలికి ఫ్రాక్చర్ అయింది. ఆ తర్వాత అతను ఆసియా కప్, వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ ఆస్ట్రేలియా పర్యటనలకు దూరమయ్యాడు. 100 రోజులకు పైగా తర్వాత అతను తిరిగి వచ్చాడు. ఆకాష్ దీప్ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. పంత్ రాకతో ఎన్ జగదీశన్ జట్టు నుంచి బయటకు వెళ్లవలసి వచ్చింది. ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ స్థానంలో ఆకాష్ దీప్ వచ్చాడు. దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ కోసం భారత్ జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్, వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, ఆకాష్ దీప్.

# హారిస్ రౌఫ్ మూల్యాన్ని చెల్లించుకున్నాడు

సెప్టెంబర్ లో జరిగిన ఆసియా కప్ సమయంలో క్రికెట్ ప్రతిష్టకు భంగం కలిగించినందుకు ఐసీసీ చర్యలు చేపట్టింది. భారత టి20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రౌఫ్ లపై ఐసీసీ చర్యలు తీసుకుంది. ఆసియా కప్ టోర్నమెంట్ సమయంలో 4 డీమెరిట్ పాయింట్లు రావడంతో హారిస్ రౌఫ్‌ను 2 వన్డే మ్యాచ్‌ల నుండి సస్పెండ్ చేసినట్లు ప్రకటించింది. పాక్ పేసర్ రౌఫ్ కు భారత్ తో జరిగిన 2 వేర్వేరు ఘటనలకుగాను 30-30 శాతం జరిమానా విధించారు. దీనితో పాటు దక్షిణాఫ్రికాతో మంగళవారం ప్రారంభమైన వన్డే సిరీస్ లో 2 మ్యాచ్ ల నుండి హారిస్ రౌఫ్‌ను నిషేధించారు. నవంబర్ 6న జరిగే రెండో మ్యాచ్ లో కూడా అతను ఆడేందుకు అవకాశం లేదు. హారిస్ రౌఫ్ కు ఈ 2 ఘటనలకు గాను నాలుగు డీమెరిట్ పాయింట్లు వచ్చాయి. వీటిని ఐసీసీ నిబంధనల ప్రకారం 2 సస్పెన్షన్ పాయింట్లుగా మార్చింది. భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ పై మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించింది ఐసీసీ. సూర్య సైతం క్రీడల ప్రతిష్టకు భంగం కలిగించినట్లు భావించింది. భారత కెప్టెన్ పహల్గామ్ ఉగ్రదాడి బాధితులకు సంఘీభావం తెలుపుతూ భారత సాయుధ దళాలకు మద్దతు ఇచ్చాడు. జస్ప్రీత్ బుమ్రాపై కూడా ఒక డీమెరిట్ పాయింట్ విధించారు. ఎందుకంటే పాక్‌తో జరిగిన ఫైనల్లో రౌఫ్ ను ఔట్ చేసిన తర్వాత అతను 'విమానం కూలిపోయింది' అని సైగ చేశాడు. సూర్యకుమార్ చేసిన వ్యాఖ్యలపై 30 శాతం జరిమానా విధించింది. ఈ వార్తను మొదట సెప్టెంబర్ 26న పిటిఐ రిపోర్ట్ చేసింది. సెప్టెంబర్ 14న జరిగిన మ్యాచ్ లో విమానం కూలిపోవడాన్ని సూచించే అభ్యంతరకరమైన సంజ్ఞలు చేసినందుకు హారిస్ రౌఫ్ తప్పు చేసినట్లు ఐసీసీ తేల్చింది. రౌఫ్ ఆపరేషన్ సింధూర్ లో భారత సైనిక చర్యను ఎగతాళి చేశాడు. ఈ ఘర్షణలో 6 భారత యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు పాకిస్తాన్ చేసిన వాదనకు మద్దతు తెలిపాడు. సెప్టెంబర్ 28న బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు భారత అభిమానులను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తూ, రౌఫ్ అదే సంజ్ఞను మరోసారి చేశాడు. పాకిస్తాన్ బ్యాటర్ సాహిబ్జాదా ఫర్హాన్ కు కూడా ఒక డీమెరిట్ పాయింట్ ఇచ్చారు. భారత ఫాస్ట్ బౌలర్ అర్షదీప్ సింగ్ ను ఎలాంటి జరిమానా లేదా డీమెరిట్ పాయింట్ విధించలేదు. ఫర్హాన్ భారత్ పై హాఫ్ సెంచరీ చేసిన తర్వాత బ్యాట్ తో తుపాకీని కాల్చినట్లు సంజ్ఞ చేస్తూ సంబరాలు చేసుకున్నాడు. సెప్టెంబర్ 14, 2025న 'సూర్యకుమార్ యాదవ్ (భారత్) ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని నిబంధన 2.21 ను ఉల్లంఘించాడు. ఇది క్రీడల ప్రతిష్టకు భంగం కలిగించే ప్రవర్తనకు సంబంధించినది. సూర్య మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధిస్తున్నాం. 2 డీమెరిట్ పాయింట్లు ఇస్తున్నామని' ఐసీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. దీని ప్రకారం 'సాహిబ్జాదా ఫర్హాన్ (పాకిస్తాన్) కూడా ఇదే తప్పిదానికి పాల్పడినట్లు తేలింది. అతనికి ఒక డీమెరిట్ పాయింట్ విధించాం' అని పేర్కొంది. 'హారిస్ రౌఫ్ (పాకిస్తాన్) కూడా ఇదే తప్పిదానికి పాల్పడినట్లు తేలింది. రౌఫ్ మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించాం. ఫలితంగా అతనికి 2 డీమెరిట్ పాయింట్లు వచ్చాయని' ఐసీసీ పేర్కొంది. అర్షదీప్ విషయం సోషల్ మీడియా క్లిప్ నకు సంబంధించినది. అతను పాకిస్తాన్ అభిమానులను ఎగతాళి చేస్తూ కనిపించాడు. అయితే ఐసీసీ మ్యాచ్ రిఫరీకి ఇది అభ్యంతరకరంగా



అనిపించలేదు. సెప్టెంబర్ 21న భారత్, పాకిస్తాన్ సూపర్ 4 మ్యాచ్ కు సంబంధించినది. సెప్టెంబర్ 28న జరిగిన ఫైనల్ లో చేసిన చర్యలకు విధించిన ఆంక్షలపై ఐసీసీ ఇలా స్పందించింది. 'జస్ప్రీత్ బుమ్రా (భారత్) క్రీడల ప్రతిష్టకు భంగం కలిగించే ప్రవర్తనకు సంబంధించిన నిబంధన 2.21 కింద మోపబడిన ఆరోపణను, ప్రతిపాదిత అధికారిక హెచ్చరికను అంగీకరించాడు. ఫలితంగా అతనికి ఒక డీమెరిట్ పాయింట్ విధించాం' అని తెలిపింది. మునుపటి విచారణ సమయంలో తనను తాను నిర్దోషిగా చెప్పుకున్న రౌఫ్, భారత ప్రేక్షకులకు మళ్లీ అభ్యంతరకరమైన సంజ్ఞలు చేస్తూ కనిపించాడు. 'ఐసీసీ మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్సన్ నిర్వహించిన విచారణ తర్వాత హారిస్ రౌఫ్ (పాకిస్తాన్) మళ్లీ నిబంధన 2.21 ను ఉల్లంఘించాడని తేలింది. అతనికి మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించగంతో పాటు 2 అదనపు డీమెరిట్ పాయింట్లు వచ్చాయని' తెలిపింది.

# హర్మన్‌ప్రీత్‌కు అరుదైన గౌరవం



వరల్డ్‌కప్ విన్నింగ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు అరుదైన గౌరవం దక్కనుంది. జైపూర్ వ్యాక్స్ మ్యూజియంలో ఆమె మైనపు విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇటీవల భారత మహిళల జట్టుకు వన్డే వరల్డ్‌కప్ అందించిన తొలి కెప్టెన్‌గా హర్మన్ చరిత్రలోకెక్కింది. దీంతో ఆమె గౌరవార్థం ఈ విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు జైపూర్ వ్యాక్స్ మ్యూజియం వ్యవస్థాపకులు అనూప్ శ్రీవాస్తవ తెలిపారు. టీమ్‌ఇండియా వరల్డ్‌కప్ విజయానికి ఈ విగ్రహాన్ని అంకితం ఇవ్వనున్నట్లు శ్రీవాస్తవ పేర్కొన్నారు. 'భారత మహిళల క్రికెట్ జట్టుకు వరల్డ్‌కప్ అందించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మైనపు విగ్రహాన్ని జైపూర్ వ్యాక్స్ మ్యూజియంలో ఏర్పాటు చేయనున్నాం. ఈ విగ్రహాన్ని మహిళల ప్రపంచకప్ విజయానికి అంకితం ఇస్తాం. ఆమె క్రికెట్‌కు సేవలు అందించడమే కాదు, ఈ గెలుపుతో మహిళా సాధికారతకు తోడ్పడింది. మేం ప్రముఖ వ్యక్తులను మాత్రమే కాదు, హర్మన్‌లా భవిష్యత్ తరానికి స్ఫూర్తినిచ్చే వాళ్ల విగ్రహాలు కూడా పెడతాం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఈ విగ్రహాన్ని ఆవిష్కరిస్తుంది' అని శ్రీవాస్తవ తెలిపారు. దీంతో జైపూర్‌లోని నహర్‌గఢ్ కోటలో ఉన్న ఈ మ్యూజియంతో మార్చి 8, 2026న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు హర్మన్ మైనపు విగ్రహం ఆవిష్కరించనున్నారు. కాగా, ఈ మ్యూజియంలో ఇప్పటికే ఎంఎస్ ధోని, సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజ క్రికెటర్ల మైనపు విగ్రహాలు ఉన్నాయి. తాజా విగ్రహంతో, ప్రపంచ కప్ విజేతలు ధోనీ, హర్మన్ ఇద్దరు కెప్టెన్ల విగ్రహాలు ఉండనున్నాయి. వీటితోపాటు ఇదే మ్యూజియం కల్పనా చావ్లా, సైనా నెహ్వాల్, మదర్ థెరిసా, రాజమాత గాయత్రి దేవి, హాది రాణి వంటి మహిళా విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఇక ఈ లిస్ట్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ చేరనుంది. 2025 వరల్డ్‌కప్ ఫైనల్‌లో సౌతాఫ్రికాపై భారత్ 52 పరుగుల తేడాతో నెగ్గి ఛాంపియన్‌గా నిలిచింది. 52ఏళ్ల వరల్డ్‌కప్ హిస్టరీలో భారత్ ట్రోఫీని అందుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ వరల్డ్‌కప్ టోర్నమెంట్‌లో హర్మన్ తన కెప్టెన్సీ స్కిల్స్‌తో ఆకట్టుకుంది. ప్రత్యర్థుల అంచనాలకు అందని వ్యూహాలతో దెబ్బ తీసింది. ఫైనల్‌లో షెఫాలీ వర్మ బౌలింగ్ అందుకు నిదర్శనం. ఈ విషయాన్ని సౌతాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ కూడా మ్యాచ్ అనంతరం అంగీకరించింది. ఇలాంటి వ్యూహాలతో హర్మన్ తనదైన మార్క్ చూపించి భారత్‌ను ఛాంపియన్‌గా నిలపడంలో తనవంతు పాత్ర పోషించింది. ఇక భారత్‌కు (పురుషుల, మహిళల) వన్డే వరల్డ్‌కప్ అందించిన మూడో కెప్టెన్‌గా హర్మన్ రికార్డు సాధించింది. ఇప్పటికే పురుషుల జట్టు రెండుసార్లు (1983 కపిల్ దేవ్, 2011 మహేంద్రసింగ్ ధోనీ) విజేతగా నిలవగా, తాజాగా మహిళల జట్టును హర్మన్ విజేతగా నిలిపింది.

# అభిషేక్, గిల్‌పై యువరాజ్ సింగ్ ఫైర్

అభిషేక్ శర్మ, శుభ్‌మాన్ గిల్ భారత క్రికెట్ భవిష్యత్తుగా మారిపోయారు. ఈ ఇద్దరు ఆటగాళ్లకు చాలా సారూప్యతలు ఉన్నాయి. ఒకటి వీరిద్దరు చిన్ననాటి స్నేహితులు కాగా, దాదాపు 13-14 సంవత్సరాల వయస్సు నుంచే కలిసి క్రికెట్ ఆడుతున్నారు. స్నేహితులుగా ఉండటమే కాదు, ఇద్దరు ఒకే గురువు దగ్గర చిట్కాలు నేర్చుకున్నారు. వీరి గురువు యువరాజ్ సింగ్. అయితే, తాజాగా వీరికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. ఆస్ట్రేలియా నుంచి వచ్చిన తన ఇద్దరు శిష్యుల ఫొటోలను చూసిన యువరాజ్ సింగ్ కోపంగా ఉన్నాడు. భారత జట్టు ప్రస్తుతం టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రస్తుతం 1-1తో సమంగా ఉంది. నాల్గవ టీ20 నవంబర్ 6న గోల్డ్ కోస్ట్‌లో జరగనుంది. కానీ దానికి ముందు, అభిషేక్, శుభ్‌మాన్ సముద్రాన్ని ఆస్వాదించడానికి గోల్డ్ కోస్ట్‌కు వెళ్లారు. వారు బీచ్‌లో సరదాగా గడపడమే కాకుండా సముద్రంలోకి చొక్కా లేకుండా కూడా వెళ్లారు. అభిషేక్ శర్మ శుభ్‌మాన్ గిల్‌తో బీచ్‌లో సరదాగా గడిపిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినప్పుడు, యువరాజ్ సింగ్ కోపంగా ఉన్నాడు. అభిషేక్ పోస్ట్‌పై వ్యాఖ్యానిస్తూ, అతను పంజాబీలో "జుటి లావన్ దోనా దే" అని రాసుకొచ్చాడు. అంటే, "నేను మీ ఇద్దరినీ నా బూట్లతో కొడతాను" అంటూ ఫైర్ అయ్యాడు. యువరాజ్ సింగ్ తన శిష్యులను సరదాగా షూలతో కొడతానంటూ కామెంట్ చేశాడు. అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఇద్దరూ జట్టులో స్టార్ బ్యాటర్స్. ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్‌లో ఇన్నింగ్స్‌ను ప్రారంభించే బాధ్యత వారిపై ఉంది. సిరీస్‌లోని మొదటి మూడు టీ20లలో, అభిషేక్ శర్మ ఒక మ్యాచ్‌లో అర్ధ సెంచరీ సాధించాడు. మరోవైపు శుభ్‌మన్ గిల్ అంతగా రాణించలేదు. టీ20 సిరీస్ గెలవాలంటే భారత్ చివరి రెండు మ్యాచ్‌ల్లోనూ గెలవాలి. ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టుకు కూడా ఇదే లక్ష్యం అవుతుంది. ఒక గురువుగా, యువరాజ్ సింగ్ కూడా తన శిష్యుడు సరదాగా గడపాలని కోరుకుంటాడు. కానీ అతను గతంలో ఒంటిచేత్తో మ్యాచ్‌లను గెలిచినట్లుగానే, భారత జట్టు తరపున సిరీస్ విజయంతో తిరిగి రావాలని కోరుకుంటున్నాడు.



# డేవిడ్ బెకమ్‌కు అరుదైన గౌరవం

ఇంగ్లండ్ ఫుట్‌బాల్ దిగ్గజం డేవిడ్ బెకమ్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఇంగ్లండ్ అత్యున్నత పురస్కారమైన నైట్‌హుడ్(సర్) హోదా లభించింది. ఇంగ్లండ్ కింగ్ చార్లెస్ 3 చేతుల మీదుగా మంగళవారం డేవిడ్ బెకమ్ ఈ అరుదైన గౌరవాన్ని స్వీకరించారు. విండర్స్ క్యాజిల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కింగ్ చార్లెస్-3 కత్తి అంచుతో డేవిడ్ బెకమ్ భుజాలను టచ్ చేశారు. దాంతో బెకమ్ మోకాళ్లపై కూర్చొని ఈ గౌరవాన్ని అందుకున్నారు. బెకమ్ గోల్ చేసిన అనంతరం ఇలానే మోకాళ్లపై కూర్చొని సంబరాలు చేసుకునేవారు. అదే సెలెబ్రేషన్‌ను రిపీట్ చేశారు. ఈ అరుదైన గౌరవంతో ఇక నుంచి డేవిడ్ బెకమ్‌ను సర్ బెకమ్ అని పిలుస్తారు. ఇంగ్లండ్ దేశ అత్యున్నత పురస్కారాన్ని అందుకోవడంపై బెకమ్ సంతోషం వ్యక్తం చేశారు. 'నిస్సందేహంగా ఇది నాకు అత్యంత గర్వకారణమైన క్షణం. నా కెరీర్‌లో నేను ఆశించిన ఫలితాన్ని అందుకున్నాను. అందుకు నేను అదృష్టంతుడిని. అయితే నైట్ హుడ్ వంటి గౌరవాన్ని అందుకుంటానని నేను కలలో కూడా అనుకోలేదు. ఈ గౌరవం దక్కడం నిజంగా అద్భుతమే.'అని బెకమ్ ఉప్పొంగిపోయారు. 50 ఏళ్ల బెకమ్ ఫుట్‌బాల్‌లో దేశం తరఫున రాణించడంతో పాటు స్వచ్ఛంద కార్యక్రమాలతో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ విశిష్ట పురస్కారం దక్కింది. ఆయన గత రెండు దశాబ్దాలుగా ఐక్యరాజ్య సమితితో కలిసి యూఎన్ఎస్ చిల్డ్రన్స్ ఫండ్ కోసం పనిచేస్తున్నారు. ముఖ్యంగా మలేరియా నిర్మూలనకు కృషి చేశారు. 2012లో లండర్ ఒలింపిక్స్ నిర్వహణ హక్కులను దక్కించుకోవడంలోనూ బెకమ్ కీలక పాత్ర పోషించారు. మూడు వేర్వేరు ప్రపంచకప్‌ల్లో గోల్ చేసిన ఏకైక ఇంగ్లీష్ సాకర్ ఆటగాడిగా బెకమ్ రికార్డ్ సాధించాడు.



1999లో మాంచెస్టర్ యునైటెడ్ జట్టు సాధించిన ప్రిమియర్ లీగ్, ఎఫ్ఏ కప్, ఛాంపియన్స్ లీగ్ విజయాల్లో బెకమ్ కీలక సభ్యుడిగా ఉన్నాడు. ఇంగ్లండ్ ఫుట్‌బాల్ టీమ్ తరఫున 115 మ్యాచ్‌లు ఆడిన బెకమ్.. 59 మ్యాచ్‌లకు సారథ్యం వహించాడు. ఇంగ్లండ్ ఫుట్‌బాల్ ప్లేయర్స్ ఆల్‌టైమ్ లిస్ట్‌లో బెకమ్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. 2003లో మాంచెస్టర్ యునైటెడ్ జట్టు నుంచి తప్పుకున్న తర్వాత రియల్ మాడ్రిడ్, లాస్ ఏంజిల్స్ గెలాక్సీ, పారిస్ సెయింట్-జర్మైన్ జట్లకు ఆడాడు. ప్రస్తుతం మేజర్ లీగ్ సాకర్ జట్టు ఇంటర్ మయామికి కో ఓనర్‌గా వ్యవహరిస్తున్నారు 1998 ప్రపంచకప్ బెకమ్ కెరీర్‌లో ఓ పీడ కలగా మిగిలింది. ఈ టోర్నీలో అర్జెంటీనా ప్లేయర్ డియోగో సియోన్‌ను బెకమ్ ఉద్దేశపూర్వకంగా తన్నాడని ఆయనను మైదానం నుంచి బయటకు పంపేసారు. ఆ టోర్నీలో ఇంగ్లండ్ ఓటమిపాలైంది. ఈ ఓటమికి బెకమ్ కారణమని ఫ్యాన్స్ అప్పట్లో ఆయన దిష్టి బొమ్మను తగలబెట్టారు. భారత రత్న తరహాలోనే ఇంగ్లండ్‌లో నైట్ హుడ్ అత్యున్నత పురస్కారం.

# సమష్టి ప్రదర్శనతోనే చిరస్మరణీయ విజయం

## - మహిళల విజయంపై ఐసీసీ ఛైర్మన్ జై షా

మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో టీమిండియా విజేతగా నిలిచింది. అద్వితీయమైన ప్రదర్శనతో అర్ధశతాబ్దపు కలను సాకారం చేసుకుంది. 2005, 2017 ఫైనల్లో తృటిలో టైటిల్ చేజారగా.. ఈసారి మాత్రం భారత మహిళల జట్టు ఏ తప్పు చేయలేదు. ఒత్తిడిని చిరునవ్వుతో ఛేదిస్తూ తొలిసారి ఫైనల్ చేరిన సౌతాఫ్రికాను మట్టికరిపించింది. 1983 ప్రపంచకప్‌లో కపిల్ సేన సాధించిన విజయం భారత క్రికెట్ గతిని మార్చినట్టే.. హర్మన్ సేన సాధించిన తాజా విజయం మహిళల క్రికెట్‌ను మరో మెట్టెక్కించనుంది. ఫైనల్లో షెఫాలీ వర్మ, దీప్తి శర్మ ఆల్‌రౌండ్ షోతో పాటు అమన్‌జోత్ కౌర్ మ్యాచ్ విన్నింగ్ క్యాచ్ టీమిండియాకు చిరస్మరణీయ విజయాన్నందించాయి. తెలుగు తేజం శ్రీచరణి టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబర్చగా.. ఓపెనర్లు స్మృతి మంధాన, ప్రతీకా రావల్‌తో బ్యాట్‌తో సత్తా చాటారు. ఈ విజయం నేపథ్యంలో భారత మహిళా క్రికెటర్లపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. తాజాగా భారత మహిళల విజయంపై స్పందించిన ఐసీసీ ఛైర్మన్ జై షా.. సమష్టి ప్రదర్శనతోనే ఈ చిరస్మరణీయ విజయం దక్కిందని చెప్పాడు. 'నాకు మహిళల క్రికెట్ అంటే చాలా ఇష్టం. భారత మహిళల జట్టు ఐసీసీ ట్రోఫీని నెగ్గడం సంతోషంగా ఉంది. ఇలాంటి విజయం, మహిళల క్రికెట్ అభివృద్ధి కావడం



వంటి పరిణామాలన్నీ మన కళ్ల ముందే కార్యరూపం దాల్చాయి. అందుకోసం ప్రత్యక్షంగా, తెర వెనుక పనిచేస్తోన్న కష్టానికి ఇదే నిదర్శనం.'అని జైషా పేర్కొన్నాడు.

# గర్ల్‌ఫ్రెండ్ మూవీ సంతృప్తిని ఇచ్చే సినిమా

## నిర్మాత అల్లు అరవింద్ కామెంట్స్



రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో, రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో రూపొందిన 'ది గర్ల్‌ఫ్రెండ్' ఈనెల 7న విడుదల కానుంది. అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై వస్తున్న ఈ చిత్రం ట్రైలర్ నుంచి మంచి హైప్ క్రియేట్ చేయడంతో సినిమాపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. సినిమా విడుదలకు మరో రెండు రోజుల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో తాజాగా బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. అల్లు అరవింద్ మాట్లాడుతూ.. పలు ఆసక్తికర అంశాలు పంచుకున్నారు. నేను చాలా సినిమాలు తీశాను, డబ్బులు సంపాదించాను. కానీ 'ది గర్ల్‌ఫ్రెండ్' మాత్రం తృప్తికోసం తీశాను అంటూ వ్యాఖ్యానించారు. 2021లో ఈ కథ విన్నప్పటి నుంచి సినిమా తీయాలని ఎదురుచూశాను. సమాజానికి బోల్డ్‌గా కొన్ని విషయాలు చెప్పాలనిపించింది. అందుకే ఈ సినిమా చేశాము. ఇది చాలా సున్నితమైన సబ్జెక్ట్. ప్రతి యువకుడు, యువతి తప్పకుండా చూడాల్సిన సినిమా ఇదని అన్నారు. ఇందులో ఎన్ని పాటలు ఉన్నాయి, ఎన్ని ÷టింగ్‌లు ఉన్నాయి, ఏం పంచ్‌లు ఉన్నాయనేది ఈ సినిమాకు వర్తించదని, 'మన ఇంట్లో ఆడవాళ్ల మనస్సుల్లో ఏమి కోరికలు, భావోద్వేగాలు ఉంటాయో ఈ సినిమా చూపిస్తుంది. కథ అతి సున్నితంగా మొదలై, అతి ఘాటుగా ముగుస్తుంది. చూసిన వారు ఈ సినిమాను మర్చిపోలేరు? ఈ కథ వెంటాడుతుంది. 'ది గర్ల్‌ఫ్రెండ్' కి తక్కువ రేటింగ్ ఇవ్వలేరు అంత సంతృప్తికరంగా ఉంటుంది సినిమా అని స్పష్టం చేశారు. ప్రస్తుతం అల్లు అరవింద్ కూడా ముందుకు వచ్చి చెప్పిన ఈ మాటలు ఇప్పుడు సినిమాపై మరింత బజ్ తీసుకొచ్చేలా ఉన్నాయి. ఇదిలా ఉంటే.. ఓ విలేఖరి ఇటీవల బండ్ల గణెళిష్ చేసిన కామెంట్స్ గురించి మాట్లాడాలి అని అడగగా.. నేను ఆయన గురించి మాట్లాడను నాకంటూ ఓ స్థాయి ఉంది అంటూ కౌంటర్ ఇచ్చారు.

## నా మాటలు బాధపెడితే క్షమించండి: బండ్ల గణేశ్



నిర్మాత బండ్ల గణేశ్ తన వ్యాఖ్యలపై క్షమాపణలు తెలిపారు. ఇటీవల 'కె రాంప్' సినిమా సక్సెస్ మీట్‌లో తాను చేసిన ప్రసంగం కొంత వివాదాస్పదం కావడంతో ఆయన స్పందించారు. తన మాటల వల్ల ఎవరైనా బాధపడి ఉంటే క్షమించాలని కోరుతూ ఒక ప్రకటన విడుదల చేశారు.

ఈ విషయంపై బండ్ల గణేశ్ స్పందిస్తూ, "ఇటీవల 'కె రాంప్' సినిమా సక్సెస్ మీట్‌లో నేను మాట్లాడిన మాటలు కొందరిని బాధపెట్టాయని తెలిసింది. నేను ఎవరినీ ఉద్దేశించి మాట్లాడలేదు. నా ఉద్దేశం అందరూ బాగుండాలి, కళామాత ఆశీస్సులతో అందరం పైకి రావాలని మాత్రమే" అని వివరణ ఇచ్చారు. తన మాటల వెనుక ఎలాంటి దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. పరిశ్రమలో అందరూ కలిసికట్టుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ క్రమంలో ఎవరైనా తన వ్యాఖ్యల వల్ల నొచ్చుకుని ఉంటే క్షమించాలని కోరారు. "ఎవరైనా బాధపడి ఉంటే క్షమాపణలు" అని తన ప్రకటనలో పేర్కొన్నారు. బండ్ల గణేశ్ క్షమాపణ చెప్పడంతో ఈ వివాదం ముగిసినట్టేనని పలువురు భావిస్తున్నారు. 'కె రాంప్' కార్యక్రమంలో బండ్ల గణేశ్ మాట్లాడుతూ, "ఒకప్పుడు నా దగ్గర సినిమాల్లో అవకాశాలు అడిగిన వాళ్లు ఇప్పుడు పెద్ద హీరోలయ్యారు" అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడిన తీరు, సందర్భాన్ని బట్టి ఆ వ్యాఖ్యలు యువ హీరో విజయ్ దేవరకొండను ఉద్దేశించినవేనని పలు మీడియా సంస్థలు కథనాలు ప్రచురించాయి. సోషల్ మీడియాలోనూ దీనిపై పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. దీంతో ఈ విషయం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే ఆయన తాజాగా వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.



# పెద్దిలో చికిరి చికిరి స్టెప్పులు

రామ్ చరణ్ బుచ్చిబాబు సానా కాంబోలో వస్తున్న పెద్ది సినిమాపై ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. జాన్వీ కథానాయిక కాగా ఆస్కార్ విన్నర్ రెహామాన్ సంగీతం అందిస్తున్నాడు. అయితే.. ఈ సినిమా నుంచి అప్డేట్ ఎప్పుడు వస్తుందా అని మెగా అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ షాట్ వీడియో ప్రపంచ వ్యాప్తంగా తెగ వైరల్ అయింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శర వేగంగా జరుగుతుండగా ఇటీవలే శ్రీలంకలో ఓ పాట సైతం చిత్రీకరణ పూర్తి చేసుకుని టీం తిరిగి వచ్చింది. వచ్చే మార్చిలో ఈ మూవీ ప్రేక్షకులకు ఎదుటకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ చిత్రం నుంచి ఓక్కొక్కటిగా అప్డేట్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఈ సినిమా నుంచి పాట రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించిన డైరెక్టర్ బుచ్చి బాబు సానా పాటకు సంబంధించి బుధవారం చిన్న గ్లిమ్స్ రిలీజ్ చేసి నవంబర్ 7, శుక్రవారం రోజున పూర్తి పాటను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం బుచ్చిబాబు ఏకంగా ఈ సినిమా సంగీత దర్శకుడు రెహామాన్ నే రంగంలోకి దింపాడు. ఆయనతో తన ఫస్ట్ ఇంటరాక్షన్ గురించి వివరించి చివరకు ఈ సినిమా సాంగ్ సిట్యూవేషన్ చెప్పి ఓ ట్యూన్ అడగడం అయన వెంటనే చికిరి చికిరి అంటూ ఓ ట్యూన్ ఇవ్వడం అంతా చకచకా జరిగిపోయినట్లు చూపించారు. చివర్లో పాట ట్యూన్‌కు తగ్గట్టు రామ్‌చరణ్ వేసిన స్టెప్స్ ను సైతం చూపించి ఒక్క సారిగా పాటపై హైప్ పెంచేశారు. ఈ వీడియో బయటకు వచ్చిన క్షణాల్లోనే రామ్ చరణ్ హుక్ స్టెప్ సోషల్ మీడియాను కమ్మేసింది. రామ్ చరణ్ , మెగా అభిమానులే కాక చాలామంది నెటిజన్లు సైతం ఈ వీడియోకు, ఆ స్టెప్పులకు ఫిదా అవుతున్నారు. రానున్న నెలరోజులు ఈ పాట ఇంటర్నెట్‌ను షేక్ చేస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎక్కడ చూసినా రామ్ చరణ్ స్టెప్పులే దర్శనమివడం గ్యారంటీ.

# అనగనగా ఒక రాజులో పాట పాడిన నవీన్




మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత జాతి రత్నాలు ఫేం నవీన్ పొలిశెట్టి నటిస్తోన్న చిత్రం అనగనగా ఒక రాజు. ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ప్రీ వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాను జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నారు. మ్యాడ్ ఫేం కళ్యాణ్ శంకర్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయాల్సి ఉండగా.. మారి చేతుల్లోకి వెళ్లింది. ఈ సినిమా కోసం నవీన్ పొలిశెట్టి సింగర్‌గా మారిపోయాడన్న వార్త మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. తాజా సమాచారం ప్రకారం నవీన్ పొలిశెట్టి పాడిన ఈ పాట నవంబర్ మూడో వారంలో లాంచ్ కానుంది. ఇప్పటిదాకా విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ కామిక్ టచ్‌తో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్‌లో నవీన్ పొలిశెట్టి లుంగీ, బనియన్ వేసుకుని, మెడలో రుమాలు వేసుకొని రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకుపై వెళ్తూ క్యూరియాసిటీ పెంచుతున్నాడు. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో ఈ చిత్రంలో మీనాక్షిచౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కో ప్రొడ్యూస్ చేస్తుంది. ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది.

# కె ర్యాంప్ పాపకి వర్క్ అవుట్ అయినట్టేనా..?



కిరణ్ అబ్బవరం కె ర్యాంప్ లో హీరోయిన్ గా నటించిన బ్యూటీ యుక్తి తరేజా. చాలామంది ఆమెకు ఇది తొలి తెలుగు సినిమా అనుకున్నారు కానీ యుక్తి ఆల్రెడీ 2023లోనే టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. యువ హీరో నాగ శౌర్యతో రంగబలి సినిమా తీసిన ఈ అమ్మడు ఆ సినిమాలో ఆకట్టుకుంది. ఐతే సినిమా కమర్షియల్ సక్సెస్ అవ్వలేదు కాబట్టి ఆమెను పట్టించుకోలేదు. ఇక కన్నడ మార్కో సినిమాలో హీరోయిన్ గా చేసి సక్సెస్ అందుకుంది అమ్మడు. కె ర్యాంప్ తో కిరణ్ అబ్బవరం తో జత కట్టింది. సినిమాలో అమ్మడి పర్ఫార్మెన్స్, గ్లామర్ అంతా కూడా తెలుగు ఆడియన్స్ కి నచ్చేసింది. కె ర్యాంప్ తో కమర్షియల్ గా సక్సెస్ అందుకుంది యుక్తి తరేజా. సో అమ్మడికి కచ్చితంగా మంచి ఛాన్స్ వచ్చేస్తాయని చెప్పొచ్చు. కె ర్యాంప్ తర్వాత యుక్తి ఆల్రెడీ కింగ్ జాకీ క్వీన్ అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాలో దసరా దీక్షిత్ శెట్టి హీరోగా చేస్తున్నాడు. కె ర్యాంప్ తో ఆడియన్స్ లో ఒక ఐడెంటిటీ తెచ్చుకుంది కాబట్టి యుక్తికి ఇక్కడ మంచి స్కోప్ దొరికినట్టే లెక్క. ఐతే 2023 తర్వాత సినిమా ఆఫర్లు రాలేదా తనే స్కిప్ చేసిందా తెలియదు కానీ కె ర్యాంప్ లో ఆమెను చూసి తెలుగు తెరకు మరో టాలెంటెడ్ హీరోయిన్ ఎంట్రీ ఇచ్చిందని అంటున్నారు. సినిమాలు తక్కువ చేస్తున్నా యుక్తి ఫోటో షూట్స్ తో మాత్రం రచ్చ రంబోలా అనిపిస్తుంది. గ్లామర్ షోతో అమ్మడు చేసే ఫోటో షూట్స్ ఐతే సోషల్ మీడియాని షేక్ చేస్తాయి. సినిమాల్లోకి రాకముందు మోడల్ గా చేసిన అనుభవం ఉన్న యుక్తి ఇప్పటికీ కొన్ని యాడ్స్ లో కనిపిస్తుంది. యుక్తి తరేజా ఫోటో షూట్స్.. సోషల్ మీడియాని షేక్.. కె ర్యాంప్ హిట్ తర్వాత యుక్తి తెలుగు కెరీర్ గాడిన పడుతుందా లేదా అన్నది చూడాలి. కె ర్యాంప్ సక్సెస్ తో కిరణ్ అబ్బవరం అయితే సూపర్ హ్యాపీగా ఉన్నాడు. క తర్వాత దిల్ రూబా షాక్ ఇచ్చినా మళ్లీ కె ర్యాంప్ తో హిట్ అందుకున్నాడు కిరణ్. సో సినిమా హిట్ అయ్యింది కాబట్టి యుక్తి గురించి కూడా డిస్కషన్స్ చేస్తున్నారు. తెలుగులో రెండు సినిమాలు చేసిన యుక్తి అందులో మొదటిది ఆకట్టుకోలేకపోయినా రెండో సినిమా సక్సెస్ అయ్యింది. సో యుక్తికి కచ్చితంగా తెలుగులో మంచి అవకాశాలే వచ్చే స్కోప్ ఉందని చెప్పొచ్చు. యుక్తి కూడా పాన్ ఇండియా లెవెల్ లో సత్తా చాటుతున్న టాలీవుడ్ లోనే తన ఫ్యూచర్ ని డిసైడ్ అయ్యి మరీ ఇక్కడ సినిమాలు చేయాలని చూస్తుంది. కె ర్యాంప్ తో పాటు కన్నడ సినిమా ఒకటి, తెలుగు సినిమా ఒకటి చేస్తున్న అమ్మడు నెక్ట్స్ ఎలాంటి ప్రాజెక్ట్ తో సర్ ప్రైజ్ చేస్తుందో చూడాలి.

## బోర్డర్-2 నుంచి వరుణ్ ధావన్ లుక్ విడుదల



వరుస సినిమాలతో సూపర్ హిట్లు అందుకున్న బాలీవుడ్ నటుడు సన్నీడియోల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం బోర్డర్ 2. ఈ సినిమాకు సినిమాకు అనురాగ్‌సింగ్ దర్శకత్వం వహించనుండగా.. భూషణ్‌కుమార్, కృష్ణన్ కుమార్ ?, జేపీదత్తా, నిధిదత్తా కలిసి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో వరుణ్ ధావన్, దిలిజిత్ దోసాంజే, అహాన్ శెట్టి, సోనమ్ బజ్వా తదితరులు కీలక పాత్రల్లో నటించబోతున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ నుంచి చిత్రబృందం తాజాగా వరుణ్ ధావన్ ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. వరుణ్ ధావన్ ఇందులో హోషియర్ సింగ్ దాహియా అనే పాత్రలో కనిపించబోతుండగా ఈ ఫస్ట్ లుక్‌లో వరుణ్ ధావన్ గన్ పట్టుకుని శత్రువులను కాల్చుతున్నట్లు కనిపిస్తుంది.

-----------

## మోహన్ లాల్ తనయుడు ప్రణవ్ లాల్ మూవీ డీఎస్ ఈరే



మలయాళ స్టార్ నటుడు మోహన్‌లాల్ కొడుకు ప్రణవ్ లాల్ చాలా రోజుల తర్వాత నటిస్తున్న తాజా చిత్రం 'డీయస్ ఈరే'. ఈ సినిమాకు బ్రహ్మయుగం దర్శకుడు రాహుల్ సదశివన్ దర్శకత్వం వహించగా మలయాళంలో ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఇదే చిత్రం తెలుగులో నవంబర్ 07న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. మిస్టరీ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రాబోతుంది.